జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 10, ఏప్రిల్ 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

# ఆర్థిక శాఖలో డైరక్టర్ పంచాయతీకి తెర

- ఇన్చార్జి డైరక్టర్‌గా కల్యాణి నియామకం
- రెడ్డిగారికి మళ్లీ పొడిగింపు ఇవ్వని సర్కారు
- 'మహానాడు' వార్తా కథనం ఎఫెక్ట్
- మరి ఆ నలభై ఆర్డర్ల సంగతేంటి?
- తేల్చాల్సిందేనంటున్న ఉద్యోగ సంఘాలు
- కొనసాగుతున్న పేషీ పెత్తనాలకు తెరదించేదెవరు?
- ఆడిట్‌పై ఆ మూడు పేషీల పెత్తనం?

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఆర్థిక శాఖలో కీలకమైన ఆడిట్ డిపార్ట్‌మెంట్ డైరక్టర్ పంచాయతీకి సర్కారు ఎట్టకేలకు తెరదింపింది. నాథుడు లేని ఆడిట్ డిపార్టుమెంట్‌లో ఎదురవుతున్న సమస్యలు, మళ్లీ తననే కొనసాగించాలంటూ అంతకుముందు ఇన్చార్జి డైరక్టర్‌గా కొనసాగిన హరిప్రకాష్‌రెడ్డి వ్యవహారంపై 'మహానాడు'లో రాసిన వార్తా కథనానికి ప్రభుత్వం స్పందించింది. దానితో ప్రస్తుతం అడిషనల్ డైరక్టర్‌గా ఉన్న కల్యాణిని ఇన్చార్జిగా నియమిస్తూ, ఆర్థిక శాఖ కార్యదర్శి జె.నివాస్ ఉత్తర్వులు




ఆర్థిక శాఖకు దిక్కెవరు?

- నాథుడు లేని ఆడిట్ విభాగం
- రెండు నుంచి ఇన్చార్జి కూడా లేని ఆడిట్ డిపార్టుమెంట్
- రెండేళ్ల నుంచి పూర్తి స్థాయి డైరక్టర్ లేని నిర్లక్ష్యం
- ఆ పోస్టు కోసం భారీ పైరవీలు
- రేసులో వైవి సుబ్బారెడ్డి బంధువు
- ఆమెకు తెలంగాణ సీఎంఓ సిఫార్సు?
- మరొకరికి పవన్ కల్యాణ్ సిఫార్సు?
- ఆ పోస్టుకు ఖరీదు కట్టి రంగంలోకి దళారీలు
- కులం దన్ను ఉన్నవారికే డైరక్టర్ పోస్టా?
- ప్రతిభ, సీనియారిటీకి పాతర
- 4 రోజుల్లో 40 ఆర్డర్లు ఇచ్చిన ఘనులు
- ఈ -ఆఫీస్ ఉన్నా అన్నీ హార్డ్‌కాపీలే
- మళ్లీ ఆయనకు ఆరునెలలు పొడిగింపు ఇస్తారట
- అదే జరిగితే ఆరుగురు అధికారులకు అన్యాయం
- చక్రం తిప్పుతున్న ఓ ఐఏఎస్?
- ఆర్థిక శాఖపై మంత్రికి పట్టేది?

(మార్తి సుబ్రహ్మణ్యం)

అవసరం లేకపోయినా పనిలేని వారిని కొనసాగించవద్దని.. సీనియారిటీ ప్రకారం పదోన్నతులు ఇవ్వాలని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నిసార్లు చెప్పినా.. ఆయనకు నోరు నొప్పి తప్ప, శాఖాధిపతుల్లో కించిత్తు కూడా మార్పు కనిపించడం లేదు. ఆయన ఆ వయసులోనూ గంటలపాటు సమీక్షలు నిర్వహించి ఆదేశాలివ్వడం.. వాటిని అత్యంత భక్తి శ్రద్ధలతో నోట్ చేసుకున్నట్లు అధికారులు నటించటం.. బయటకు వచ్చిన తర్వాత ఆ నోట్ ప్యాడ్‌ను కారులోనే పడేయటం సాధారణమయింది. ప్రధానంగా ఆర్థిక, విద్యుత్, కార్మిక, రవాణా వంటి కీలక శాఖల్లో ఒక అలవాటుగా మారిందన్న విమర్శలు లేకపోలేదు. కారణం.. సదరు మంత్రులకు శాఖలపై పట్టు లేకపోవడమేనన్నది వినిపించే జవాబు.

ఆర్థిక శాఖలో డైరక్టర్ స్టేట్ ఆడిట్ డిపార్టుమెంట్ కీలకవిభాగం. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, పంచాయతీలు, లైబ్రరీలు, దేవాలయాలు, చివరకు టిటిడి వంటి అనేక సంస్థలన్నీ ఆడిట్ డిపార్టుమెంట్ పరిధిలోకి వస్తాయి. ట్రాన్స్‌ఫర్లు, ప్రమోషన్లు ఏవి జరిగినా, ఆడిట్ డిపార్టు మెంట్‌కు తెలియాల్సిందే. వాటి లెక్కా డొక్కలు తేల్చాల్సింది ఈ విభాగమే.

మరి ఇంత కీలకమైన విభాగానికి రెండేళ్ల నుంచి పూర్తి స్థాయి డైరక్టర్ లేరంటే నమ్ముతారా? రెండురోజుల నుంచి అసలు ఇన్చార్జి కూడా లేకుండా ఒక ప్రభుత్వ విభాగం నడుస్తుందంటే నమ్మగలరా? రెండేళ్ల నుంచి ఇన్చార్జిల పాలనలోనే ఆడిట్ డిపార్ట్‌మెంట్ నడుస్తోందంటే నమ్ముతారా?

అసలు రిటైరవడానికి నాలుగు రోజుల ముందు ఓ ఇన్చార్జి అధికారి, ఆ నాలుగురోజుల్లో సరిగ్గా 40 ఆర్డర్లు.. అది కూడా ఈ-ఆఫీస్‌లో కాకుండా, హార్డ్‌కాపీతో.. ఇష్టానుసారం బదిలీలు, డిప్యుటేషన్లు ఇచ్చేశారంటే నమ్మగలరా? వైసీపీ జమానాలో పెత్తనం చేసి, 15 నెలల పాటు పోస్టింగ్ లేకుండా, తాజాగా చంద్రబాబు దయతో మళ్లీ పోస్టింగ్ దక్కించుకుని, ఇటీవలే రిటైరైన సదరు రెడ్డిగారికి.. మళ్లీ మరో ఆరు నెలల పొడిగింపు ఇచ్చేందుకు, ఓ ఐఏఎస్ అధికారి చక్రం తిప్పుతున్నారంటే నమ్మగలరా? యస్.. నమ్మితీరాలి. ఎందుకంటే ఇవన్నీ నిఖంగా నిజాలు కాబట్టి! ఆర్థికశాఖలో బహిరంగంగానే జరుగుతున్న చర్చ కాబట్టి!!

ఆర్థిక శాఖలో అత్యంత కీలకమైన ఆడిట్ డిపార్ట్‌మెంట్ నాథుడు లేని నావలా మారింది. నిజానికి ఇంత కీలకమైన విభాగానికి డైరక్టర్ ఉండాలి. కానీ గత రెండేళ్ల నుంచి ఇన్చార్జితోనే బండి లాగించారు. అప్పటి ఇన్చార్జి డైరక్టర్ హరిప్రకాష్‌రెడ్డి వైసీపీ జమానాలో

మిగతా.. 2లో

జారీ చేశారు. కాగా ఈనెల 4వ తేదీన 'ఆర్థిక శాఖకు దిక్కెవరు' పేరుతో, 'మహానాడు'లో వార్తా కథనం వెలువడిన విషయం తెలిసిందే.

వైసీపీ హయాంలో నాటి ఆర్థిక శాఖ కార్యదర్శి సత్యనారాయణతో కలసి చక్రం తిప్పిన హరిప్రకాష్‌రెడ్డిని, వివిధ ఫిర్యాదులతో దాదాపు 15 నెలలు ప్రభుత్వం పోస్టింగ్ ఇవ్వకుండా దూరంగా పెట్టింది. అయితే హరిక్రాష్‌రెడ్డి రిటైరయ్యే నాలుగు రోజుల ముందు.. నివాస్ ఆయనకు ఇన్చార్జి డైరక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. దానితో రెడ్డిగారు ఆ నాలుగురోజుల్లోనే, దాదాపు 40 ఆర్డర్లను ఈ-ఆఫీస్ నుంచి కాకుండా, హార్డ్‌కాపీలతోనే ఇచ్చేశారన్న ఫిర్యాదులు వెళ్లాయి.

పైగా తనకు మరో ఆరునెలల పొడిగింపు ఇవ్వాలంటూ ఆయన పెట్టుకున్న ఆర్జీపై, ఒక అధికారి సానుకూలంగా స్పందించి, ఫైలును ప్రభుత్వానికి పంపే ఉత్సాహంలో ఉన్నట్లు ఆర్థిక శాఖలో ప్రచారం జరిగింది. ఈ క్రమంలో ఆర్థికశాఖలో జరుగుతున్న ఈ తెరచాటు వ్యవహారాలపై,

'మహానాడు'లో వార్తా కథనం వెలువడింది. దీనితో ఉలిక్కిపడిన పెద్ద సార్లు.. రెడ్డిగారిని రిటైరగానే సాగనంపారు.

కానీ ఆ తర్వాత ఖాళీగా ఉన్న ఇన్చార్జి డైరక్టర్ పోస్టును, ఆర్థిక శాఖ కార్యదర్శి భర్తీ చేయలేదు. ఫలితంగా నాలుగైదు రోజులు కీలకమైన ఆడిట్ డిపార్టుమెంట్‌కు నాధుడు దిక్కులేకుండా పోయిన పరిస్థితిని, 'మహానాడు' ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లింది. దానితో స్పందించిన సర్కారు, అదే విభాగంలో అడిషనల్ డైరక్టర్‌గా ఉన్న కల్యాణిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఇంతవరకూ బాగానే ఉన్నప్పటికీ.. హరిప్రకాష్‌రెడ్డి జారీ చేసిన ఆ 40 హార్డ్ కాపీ ఉత్తర్వుల సంగతేమిటన్నది ప్రశ్నగా మారింది. అసలు వాటిని ఎవరయాన సిఫార్సు చేశారా? లేక హరిప్రకాష్‌రెడ్డి తనకున్న అధికారంతో ఉత్తర్వులిచ్చారా? అన్నది తేలాల్సి ఉంది. దీనిపై ఉద్యోగులు ఆగ్రహంతో ఉన్నారు. హరిప్రసాద్‌రెడ్డి నిర్వాకం వల్ల.. తమలో ఎంతమంది నష్టపోయారన్నది తెలియడం లేదని, కారణం వాటిని

మిగతా.. 2లో

## పన్ను ఎగవేతలకు ఏఐతో చెక్

- రాష్ట్ర సొంత ఆదాయ వనరులు పెరిగితేనే అసలైన వృద్ధి
- ఆదాయార్జన శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి: రాష్ట్రంలో సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయం పెంచుకునేలా, పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.

మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువుగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసులు జారీ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లో జరగాలని చెప్పారు. బుధవారం సచివాలయంలో ఆదాయార్జన శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

### పన్నుఎగవేతలు ఉండకూడదు

మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించింది. అయితే, తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఏఐని వినియోగించుకోవాలని చెప్పారు. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా ప్రక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలన్నారు.

టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు పన్ను చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరం అవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలా వ్యాపారులను వేధించడం కూటమి ప్రభుత్వ విధానంకాదని.. వారితో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులన్నీ చెల్లించేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు.

పన్నుచెల్లింపుదారులు, జీఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఏపీసీటీడీ... ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఏఐతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు నోటీసుల జారీకి, గ్రీవెన్స్‌లు స్వీకరించడానికి ఏఐని వినియోగించి ప్రభుత్వ యంత్రాంగంలో మరింత వేగం పెంచవచ్చని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్యం రూ.1,37,412 కోట్లను 100 శాతం ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలని చెప్పారు.

### రాష్ట్ర సొంత ఆదాయంలో 2.2 శాతం వృద్ధి

2023-24 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2024-25కి గాను రాష్ట్రానికి సొంతంగా ఆదాయంలో 2.2శాతం వృద్ధి నమోదైంది. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో వృద్ధి 4.1 శాతం పెరగ్గా, పన్నేతర ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో లేదు. జీఎస్టీలో 4.9 శాతం వృద్ధి, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లో 15.2శాతం వృద్ధి, ఎక్సైజ్ ఆదాయంలో 24.3 శాతం వృద్ధి నమోదైంది.

### నూతన ఎక్సైజ్ పాలసీ సక్సెస్

కొత్త ఎక్సైజ్ పాలసీ ప్రకటించిన దగ్గర నుంచి ఆదాయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గతం కన్నా మెరుగుపడింది. అక్టోబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 4,330 కోట్ల ఆదాయం రాగా, దాదాపు 33 శాతం ఎక్సైజ్ ఆదాయం పెరిగింది. అలాగే, మున్సిపల్ శాఖలో 2023-24 కంటే 2024-25లో రూ.500 కోట్లకు పైగా ఆదాయం అదనంగా వచ్చింది. పన్నులకు సంబంధించి ఇంకా సుమారు రూ.2,500 కోట్ల బకాయిలు ఉన్నాయి.

వీటిలో అత్యధికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులకు సంబంధించిన పన్నులు, అలాగే, ఖాళీ స్థలాల పన్నులు అధికంగా వసూలు కావాల్సి ఉన్నాయి. మార్చి నెలలో ప్రకటించిన 50 శాతం వడ్డీ రాయితీ ప్రకటించడంతో కేవలం 6 రోజుల్లోనే మొత్తం ఆస్తిపన్నులు రూ.240 కోట్లు వసూలయ్యాయని అధికారులు చెప్పారు.



అమరావతిలో సీఎం ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన 4లో



- హెలికాప్టర్ కిరాయి రావడానికే.. వెళ్లడానికి కాదు
- జగన్ రోడ్ పర్యటన ముందే ఖరారు
- కానీ పోలీసుల వైఫల్యమంటూ జగన్నాటకం
- వచ్చిన వారందరికీ ఖరీదుకట్టి తీసుకువచ్చినవారేనా?
- డబ్బులిస్తూ సోషల్‌మీడియాకు దొరికిన వైసీపీ నేతలు
- జగన్ మ్యాజిక్.. చిలిపి ఇట్టే దొరికిపోయాడు

## రాప్తాడు పర్యటన అంతా 'జగన్నా'టకమేనా?

(భూమా బాబు)

రాప్తాడు పర్యటనలో వైసీపీ షో అంతా స్క్రిప్టెడ్ అని మనం ఊహించిందే! ఇప్పుడు జగన్ గారి హెలికాప్టర్ డ్రామాలోని 'నిజాలు' బయట పడ్డాయి. సహజంగా కాదు, పక్కా ప్రొడక్షన్.

**సీన్ బై సీన్ ఎక్స్పోజ్:**

**"జన సమీకరణ"హెలిప్యాడ్ వద్దకు:** డబ్బులిచ్చి తరలించిన 3000 మందిని "హెలిప్యాడ్ దగ్గర ఫ్లాష్ మోబ్ చెయ్యించారు. మంచి ఏరియల్ షాట్లు తీసుకొన్నారు!"

**హెలికాప్టర్ డ్రామా:**

భారీ జనం నుండి భద్రత కల్పించక హెలికాప్టర్ దెబ్బతిన్నదంటూ కట్టుకథ అల్లారు. దాని కోసం గందరగోళం సృష్టించడంతో.. వచ్చిన వారిలో ఎవరో పైలెట్ బ్యాగ్ కొట్టేశారు.

ఫేక్ ఎగ్జిట్ ప్లాన్ : పైలెట్ చేతులెత్తేయడంతో.. రోడ్డు మార్గంలో జగన్ వెళ్లారు అని డ్రామా మొదలెట్టి ట్రోలింగ్ వేశారు.

మిగతా.. 2లో

## భారత్‌కు తహవూర్ రాణా అప్పగింత

అమెరికా: 26/11 ముంబయి ఉగ్రదాడి పేలుళ్ల కేసులో నిందితుడు తహవూర్ రాణా ఈ రాత్రికి లేదా రేపు తెల్లవారుజామున విమానంలో భారత్ చేరుకోనున్నట్లు తెలుస్తోంది. ఆయనకు అమెరికాలో ఉన్న చట్టపరమైన అవకాశాలన్నీ ముగిశాయి. దీంతో అధికారులు అతడిని భారత్‌కు అప్పగించారు. ప్రస్తుతం అతడిని తీసుకుని భారతీయ అధికారుల బృందం, ప్రత్యేక విమానంలో ఇండియాకు తిరుగుపయనమైనట్లు సమాచారం. ఈ మేరకు పలు ఇంగ్లీష్ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.



## బ్రిటీషర్ల కంటే.. బిజెపి నాయకులు ప్రమాదకారులు

- మోదీ మణిపూర్‌లో మంటలు రాజేశారు
- మేం తెలంగాణలో కుల గణన చేసి చూపించాం
- మోదీ 20 కోట్లకుపైగా ఉద్యోగాలు ఇవ్వాలి
- గాడ్సే వారసులను, మోదీని ఓడించాలి
- తెలంగాణలో మేం బీజేపీకి అవకాశం ఇవ్వం
- అహ్మదాబాద్ సీడబ్ల్యూసీ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



అహ్మదాబాద్: అధికారం చేపట్టిన తర్వాత దేశంలో మోదీ చేస్తున్న విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేసేందుకు సబర్మతీ ఒడ్డున మనం ఇక్కడ సమావేశమయ్యాం. గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా, దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో మనం ప్రయత్నిస్తున్నాం.

గాడ్సే ఆలోచన విధానాన్ని దేశంలో వ్యాపింపజేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారు. గాడ్సే వారసుల ఆలోచన ధోరణిని అడ్డుకునేందుకు గాంధీ కుటుంబ సభ్యులు, రాహుల్ గాంధీ మిత్రులు, దేశ నలుమూలల ఉన్న ప్రతి ఒక్కరూ మోదీకి వ్యతిరేకంగా పోరాడాలి. మోదీ రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తెచ్చారు. వాటికి వ్యతిరేకంగా రైతులు 14 నుంచి 15 నెలలు ధర్నాలు చేసినా చర్చలకు రాలేదు. మోదీ మణిపూర్‌లో మంటలు రాజేశారు. దేశ మూలవాసుల జీవన హక్కును కాలరాసే ప్రయత్నం మోదీ చేశారు. మరో వైపు, కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ గాంధీ నాలుగు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. కుల గణన, రైతు రుణ మాఫీ, యువతకు ఉద్యోగాల కల్పన, మహిళల సంక్షేమంపై ఆయన వాగ్దానాలు చేశారు. పాదయాత్రలో భాగంగా తెలంగాణకు వచ్చినప్పుడు కుల గణన, రైతు రుణమాఫీ, నిరుద్యోగ నిర్మూలన, మహిళల సంక్షేమానికి రాహుల్ గాంధీ హామీలు ఇచ్చారు. రాహుల్ గాంధీ వాగ్దానం మేరకు ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లోనే 25 లక్షల కుటుంబాలకు రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేశాం. మేం తెలంగాణలో కుల గణన చేసి చూపించాం.

మిగతా.. 2లో




## బాబు నీటి దోపిడి

- చంద్రబాబు చేతిలోకి సాగర్
- అంటే తెలంగాణ చేతి నుంచి ఆంధ్రా చేతికి ఆ ప్రాజెక్టును ఇవ్వడమే
- సాగు నీటి మంత్రి ఉత్తమ్ కు సోయి లేదు
- నీళ్ల మంత్రి కాదు.. కన్నీళ్ల మంత్రి
- రాష్ట్రంలో పరోక్షంగా చంద్రబాబు పాలన
- తెలంగాణ నీళ్లను దొంగలించుకుపోతున్నారు
- సాగర్‌ను ఆంధ్రా సీఆర్‌పిఎఫ్ అప్పగించడాన్ని ఆపాలి
- నిర్ణయం మార్చుకోకపోతే రైతుల ఆందోళన బాట
- మాజీ మంత్రి జి.జగదీష్ రెడ్డి

హైదరాబాద్: ఎన్నికలప్పుడు కేసీఆర్ చేసిన హెచ్చరికలు ఒక్కొక్కటి నిజమవుతున్నాయి. రాష్ట్రం లో కేసీఆర్ పథకాలు వెనక్కి పోతున్నాయి. నదీ జలాల్లో తెలంగాణ హక్కులు హరించుకుపోతున్నాయి. పదేళ్ల కేసీఆర్ పాలన లో కృష్ణా గోదావరి జలాల్లో మనకున్న వాటాను పూర్తిగా వినియోగించుకున్నాం. ఇపుడు తెలంగాణ నీళ్ల ను దొంగలించుకుపోతున్నారు. చంద్రబాబు ఏపీ సీఎం అయ్యాక ఈ ధోరణి పెరిగిపోయింది.

మిగతా.. 2లో

## కటౌటే కాదు.. కంటెంటున్న దార్శనికుడు బాబు

కట్ చేస్తే.. నేడు ఆంధ్రప్రదేశ్ సూక్ష్మసేద్యానికి దేశానికే దిక్సూచి!

భోజనం నిరాకరించి కుప్పంలో బెంచీమీద వేచివుండి విచారణ ఎదుర్కొన్నాడు..

కట్ చేస్తే నేడు ఆంధ్రప్రదేశ్ సూక్ష్మసేద్యానికి దేశానికే దిక్సూచి!

చంద్రబాబులో తనలాంటి అవినీతి ఆలోచనలు ఉన్నాయా అని తెలుసుకోవడానికి వైఎస్ రాజశేఖర రెడ్డి, ముఖ్యమంత్రి హోదాలో చలపతి కమిషన్, విచారణ కమిటీల ద్వారా అనేక విచారణలు జరిపించారు.

వైఎస్ రాజశేఖర రెడ్డి వేసిన ఇజ్రాయెల్ టెక్నాలజీ మీద విచారణకు చంద్రబాబు నాయుడు కుప్పంలో హాజరయ్యారు. వారిని బయట బెంచీపై కూర్చొని వేచి ఉండేలా చేశారు. "మధ్యాహ్న భోజనం చేసి రండి, పిలుస్తాం" అని చంద్రబాబుతో అన్నారు. అందుకు చంద్రబాబు "నాకు భోజనం అవసరం లేదు, మీరు విచారణ పూర్తి చేశాక తరువాత చేస్తాను" అని బదులిచ్చి బయట బెంచీపై కూర్చొని తన నిబద్ధతను చాటుకున్నారు.

మిగతా.. 2లో



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 10, ఏప్రిల్ 2025 ||



# కటౌటే కాదు.. కంటెంటున్న దార్శనికుడు బాబు

మొదటి పేజీ తరువాయి..

ఆయన కుప్పంలో అమలు చేసిన సూక్ష్మ సేద్య సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థించుకున్నారు. ఆ సమయంలో నేను తప్పు చేయలేదు అని ఆయన ముఖంలో కనిపించిన నిబ్బరం, న్యాయం కోసం పోరాడే తపన, ఆయన వ్యక్తిత్వానికి అద్దం పడతాయి.

దానికన్నా ముందు, ఆయన నాయకత్వంలోని జాతీయ సూక్ష్మ నీటిపారుదల టాస్క్ ఫోర్స్ కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలు దేశవ్యాప్తంగా ఈ వ్యవస్థల ప్రాముఖ్యతను తెలియజేశాయి. ఆ నివేదికలు నీటి సంరక్షణ, వ్యవసాయ సామర్థ్యం పెంపుదలపై దృష్టి సారించాయి.

నేడు హర్యానాలో విచ్చలవిడి ఉచిత బోరుబావుల వల్ల భూగర్భ జలాలు తగ్గిపోతున్న నేపథ్యంలో, సూక్ష్మ నీటిపారుదల ప్రాముఖ్యత మరింత స్పష్టమైంది. ఈ వ్యవస్థలు నీటి వినియోగాన్ని గణనీయంగా తగ్గించి, పంటల దిగుబడిని పెంచుతాయి. చంద్రబాబు నాయుడు ఈ సాంకేతికతలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించారు.

ఇటీవల, రాజస్థాన్‌లో ఎడారిగా మారకుండా చేస్తున్న విధానాలను తెలుసుకోవడానికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ యంత్రాంగాన్ని పంపించారు. ప్రతి కలెక్టర్ల సదస్సులో భూగర్భ జలాల లక్ష్యాలను కూడా సమీక్షించడం ఆయన దూరదృష్టికి నిదర్శనం. ఆయన ఎల్లప్పుడూ కొత్త సాంకేతికతలను నేర్చుకోవడానికి మరియు వాటిని ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయడానికి ప్రయత్నిస్తారు.

చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఆంధ్రప్రదేశ్ భారతదేశానికి ఉద్యానవన కేంద్రంగా మారింది. దేశంలోని పండ్ల ఉత్పత్తిలో 50% వాటా ఆంధ్రప్రదేశ్ నుండే వస్తోంది. ఇది ఆయన దూరదృష్టి మరియు కృషి ఫలితమే. కుప్పం నుండి ప్రారంభమైన సూక్ష్మ నీటిపారుదల ప్రయాణం, నేడు ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలిపింది.

ఆంధ్రాలో సూక్ష్మ సేద్యానికి ఆయనే నాంది పలికారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సేద్యంలో అగ్రస్థానానికి చేరుకుంది, మార్గదర్శకంగా మారింది. గత వైకాపా పాలనలో ఆరో స్థానానికి పడిపోయింది. అయితే, గత ఏడాది మూడు నెలల్లోనే ఆంధ్రప్రదేశ్‌ను 4వ స్థానానికి తీసుకు వచ్చారు. మళ్లీ ఎస్సీ, సన్నకారు రైతులకు సబ్సిడీలు పెంచి, నేడు ఆంధ్రప్రదేశ్‌ను పూర్వంలా అగ్రస్థానంలో నిలిపారు.

ఒకప్పటి కరువు జిల్లా అయిన అనంతపురం, సూక్ష్మ సేద్య విధానాలను అందిపుచ్చుకున్న ఫలితంగా, నేడు కోనసీమ జిల్లాను మించి పోయింది – అనంతపురం మరియు సత్యసాయి జిల్లాలుగా మారినా, హార్టికల్చర్ ఆదాయంతో అభివృద్ధి చెందుతోంది.

కుప్పంలో విచారణ సమయంలో ఆయన చూపించిన నిబద్ధత, నేడు ఆంధ్రప్రదేశ్ సాధిస్తున్న విజయాలకు పునాది వేసింది. ఆయన దార్శనికత, కృషి మరియు కొత్త సాంకేతికతలను స్వీకరించే తత్వం ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి. ఆయన ఆకలితో, న్యాయం కోసం చేసిన పోరాటం, నేటి తరానికి స్ఫూర్తిదాయకం.

# త్వరలో శబరిమల సన్నిధానం పంబా వరకు రోప్‌వే

- 2.7 కి.మీ పొడవు
- 40 నుండి 60 మీటర్ల ఎత్తు గల ఐదు స్తంభాలు
- పంబా కొండపైకి 4.5336 హెక్టార్ల అటవీ భూమి అవసరం



**శబరిమల:** శబరిమల సన్నిధానం రోప్ వే పంబా నుండి సన్నిధానం వరకు శబరిమల రోప్‌వే త్వరలోనే రానుంది. గతంలో చెప్పినట్లే ఇది యాత్రికులకు కూడా ఉపయోగపడేలా డిజైన్ చేయనున్నారు. శబరిమల రోప్‌వేని రద్దీ సీజన్లలో కూడా రద్దీని నియంత్రించడంలో సహాయ పడుతుందని భావిస్తున్నారు.

రాష్ట్ర వన్యప్రాణి బోర్డు త్వరలో శబరిమల పంప–సన్నిధానం రోప్ వేకు అనుమతి ఇవ్వనుంది. ఈ రోప్‌వే 2.7 కి.మీ పొడవు ఉంటుంది, దీనికి 40 నుండి 60 మీటర్ల ఎత్తు గల ఐదు స్తంభాలు ఉంటాయని భావిస్తున్నారు. మలికప్పురం పోలీస్ బ్యారక్‌ల నుండి పంబా కొండపైకి 4.5336 హెక్టార్ల అటవీ భూమి అవసరం అవుతుంది.

ఈ రోప్‌వే కోసం దాదాపు 80 చెట్లను నరికివేయాల్సి ఉంటుంది. ప్రతి క్యాబిన్ దాదాపు 500 కిలోల బరువును మోయగలదని భావిస్తున్నారు. గతంలో వస్తువులను రవాణా చేయడానికి దీనిని ఆమోదించినప్పటికీ తరువాత హైకోర్టు వృద్ధ యాత్రికులు వికలాంగులను కూడా తీసుకెళ్లడానికి అనుమతి ఇచ్చింది.

# రాప్తాడు పర్యటన అంతా 'జగన్నా'టకమేనా?

మొదటిపేజీ తరువాయి..

**ఎలా దొరికిపోయారు?**

అడ్డంగా ఇలా దొరికిపోయాడు మన చిలిపి గులకరాయి ఏక్టింగ్ కింగు.

1. హెలికాప్టర్ సంస్థతో కేవలం పాపిరెడ్డిపల్లి వరకే వెళ్లడానికి వన్‌వేకి అద్దెకు మాట్లాడు కొన్నారు. తిరుగు ప్రయాణం వుండదు అని ముందే వారికి సమాచారం ఇచ్చారు.
2. రోడ్డు మార్గం ద్వారా జగన్ తిరుగు ప్రయాణం అవుతారు అని ఊహించని హఠాత్తు పరిణామంలో.. ఆశ్చర్యంగా తిరుగు ప్రయాణం దార్లల్లో అక్కడక్కడా నాయకులు, కార్యకర్తలు నిలుచున్నారు. హెలికాప్టర్లో వెళ్లి హెలికాప్టర్లో తిరిగి వెళతాడు అని కార్యక్రమం వుంటే అలా దారిలో నిలుచుకోడానికి వారు తింగరోళ్లు కాదు కదా.

**అది ఎలా సాధ్యం?**

పరామర్శ అనంతరం జగన్ తిరుగు ప్రయాణంలో రోడ్డుమార్గాన వెళ్తారని స్థానిక నేతలకు ముందే సమాచారం ఇచ్చారు.

**ఫైనల్ ట్విస్ట్:**

పరిటాల వారి నియోజకవర్గం అని జగన్ భయపడ్డాడు. వెళితే దారమ్మట ఎవరూ రాకపోతే అభాసుపాలు అవతాం అని సేఫ్ సైడ్ హెలికాప్టర్ మాట్లాడుకొన్నారు. తిరిగి వెళ్లేప్పుడు ఏ మీడియా పట్టించుకోదు కాబట్టి ఈ ప్లాన్ చేశారు. బయట నియోజకవర్గాల నుండి కారలల్లో 3000 మందిని హెలిపాడ్ వద్దకు తెచ్చి, ఆయనకు అక్కడ కూడా జనం బ్రహ్మరథం పడుతున్నట్లుగా కోటికి పైగా ఖర్చు పెట్టి ఫేక్ డ్రామా ఆడారు.

**విషాదం:** ఒక బీసీ శవం మీద, ఇంకా వారింట దినం కూడా కాక ముందే ఈ నాటకం ఆడడం.

**ముగింపు:** అది మనుషులు ఆలోచిస్తారు. జగన్ నాన్న డెడ్ బాడీ దగ్గర అయినా.. చంపించిన బాబాయ్ బాడీ దగ్గర అయినా శవ రాజకీయం వదిలితే కదా.. జనం శవాలను వదలడానికి.

# బాబు నీటి దోపిడి

మొదటి పేజీ తరువాయి..

కాంగ్రెస్ ప్రభుత్వానికి నీళ్లపై పట్టింపు లేదు. చంద్రబాబు తన చేయాలనుకున్న నీటి దోపిడిని చేసేస్తున్నారు. నాగార్జున సాగర్‌లో ములుగు సీఆర్‌పిఎఫ్ బెటాలియన్ పోయి విశాఖ సీఆర్‌పిఎఫ్ బెటాలియన్ వచ్చింది. సాగర్ పూర్తిగా చంద్రబాబు చేతిలోకి వెళ్లిపోయింది

కేసీఆర్ సీఎం ఉన్నన్ని రోజులు సీఆర్‌పిఎఫ్ బలగాలను సాగర్‌కు రానివ్వలేదు. కేసీఆర్ కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబికి తాకట్టు పెట్టే ప్రయత్నం చేశారని కాంగ్రెస్ వితండ వాదం చేసింది. లక్ష మంది తో కేసీఆర్ సభ పెట్టేసే సరికి కాంగ్రెస్ ప్రభుత్వం తోక ముడిచి, కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబికి అప్పగించమని అసెంబ్లీ లో తీర్మానం చేసింది.

అసెంబ్లీ లో తీర్మానం చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం తీరు మారలేదు.

తెలంగాణ నిధులు ఢిల్లీ కి తెలంగాణ నీళ్లు ఆంధ్రకు అన్నట్టు పరిస్థితి తయారైంది. చంద్రబాబు అంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వణుకుతుందో అర్థం కావడం లేదు. వయా చంద్రబాబు ఈ ప్రభుత్వం మోడీ కి దగ్గరైంది.

సీ ఆర్ పి ఎఫ్ కు సాగర్ ను అప్పజెప్పడం అంటే తెలంగాణ చేతి నుంచి ఆంధ్రా చేతికి ఆ ప్రాజెక్టును ఇవ్వడమే. సాగు నీటి మంత్రి ఉత్తమ్ కు సోయి లేదు. దోచుకుందాం దాచుకుందాం అనే పని లో సీఎం మంత్రులు బిజీ గా ఉన్నారు. రాష్ట్రం లో పరోక్షంగా చంద్రబాబు పాలన సాగుతోంది

నీళ్ల పై ముఖ్యమంత్రికి శ్రద్దలేదు .ఢిల్లీకి మూటలు పంపడం పైనే సీఎం 24 గంటలు బిజీగా ఉన్నారు.

మళ్ళీ సమైక్య పాలన రోజులు వస్తున్నాయి. పరిస్థితులు ఇలానే ఉంటే హైదరాబాద్ కు తాగు నీళ్లు కూడా రావు. కేసీఆర్ పాలన లో రెండు పంటలకు నీళ్లు ఇచ్చాం. ఇపుడు తాగునీళ్లు ఇవ్వలేని పరిస్థితి. ఉత్తమ్ సాగు నీళ్ల మంత్రి కాదు.. కన్నీళ్ల మంత్రి అయ్యారు. ఉత్తమ్ నియోజవర్గం లోనే రైతులు సాగునీళ్ళు రాక కంటతడి పెడుతున్నారు

బడే భాయ్ తో బాగుండి చోటే భాయ్ ఏమి సాధించారు ? కేసీఆర్ మోడీ తో బాగాలేక రాష్ట్రానికి ఏం సాధించలేకపోయారు అని రేవంత్ అన్నారు. ఇపుడు బాగుండి ఏం సాధించారు ? సాగర్ పై 2023 కున్న స్థితిని కొనసాగించాలని మేము డిమాండ్ చేస్తున్నాం

సాగర్ ను ఆంధ్రా సీ ఆర్ పి ఎఫ్ అప్పగించడాన్ని ఆపాలి.నిర్ణయం మార్చుకోకపోతే రైతులు ఎక్కడికక్కడ ఆందోళన బాట పడతారు. కాళేశ్వరం ను ఎండబెట్టి రైతులను ఇబ్బందుల్లోకి నెట్టిన ప్రభుత్వం ఇది.

తెలంగాణ రైతాంగాన్ని నీరు గార్చే కుట్రకు రాష్ట్ర ప్రభుత్వం తెర లేపింది.

ఏఐని నమ్ముకోవడం కంటే, ఎనుముల ఇంటలిజెన్స్ ను వాడుకుంటే రేవంత్ కు మంచిది. ఏ ఐ వీడియో ల పేరు తో రాష్ట్ర ప్రభుత్వం హెచ్ సీ యూ వాస్తవాలను దాచే ప్రయత్నం చేస్తోంది. కేసులకు భయపడే పార్టీ బీ ఆర్ ఎస్ ది కాదు. కోర్టులంటే ఈ సీఎం కు లెక్కలేదు. బీ ఆర్ ఎస్ కార్యకర్తలపై ఇక్కడి పోలీసులతో కాకుంటే సీఐఏ ,మొసాద్ సంస్థలతో విచారణ జరిపించుకున్నా అభ్యంతరం లేదు.

మంత్రివర్గ విస్తరణ జరిగితే తన పదవికి ముప్పు అని రేవంత్ రెడ్డే దాన్ని ఆపుతున్నారు. ఎలాగూ కాంగ్రెస్ మళ్ళీ రాష్ట్రం అధికారం లోకి వచ్చేది లేదు అని కాంగ్రెస్ వాళ్ళే అంటున్నారు. విద్యా శాఖను సమర్ధంగా నిర్వహించలేని అసమర్థుడు రేవంత్ రెడ్డి. సోయి లేక పాలన చేతగాక, గురుకులాల్లో విద్యార్థుల మరణాలకు రేవంత్ కారణమవుతున్నారు

ప్రెస్ మీట్ లో మాజీ ఎంపీ లింగయ్య యాదవ్ ,ఒంటెద్దు నరసింహా రెడ్డి ,కె .కిషోర్ గౌడ్ ,తుంగ బాలు పాల్గొన్నారు.

# బ్రిటిషర్ల కంటే.. బిజెపి నాయకులు ప్రమాదకారులు

మొదటి పేజీ తరువాయి..

కుల గణనపై రాహుల్ గాంధీ లోక్‌సభలో మాట్లాడతారనే భయంతో, ఆయనకు లోక్‌సభలో మోదీ మైక్ ఇవ్వ లేదు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మోదీ హామీ ఇచ్చారు. పదకొండు సంవత్సరాలు దాటిపోయింది.. ఈ లెక్కన 20 కోట్లకు పైగా ఉద్యోగాలు ఇవ్వాలి. మోదీ, అమిత్ షాకు ఇద్దరికే ఉద్యోగాలు వచ్చాయి. ప్రతి ఏటా 2 కోట్ల యువకులకు ఉద్యోగాలు రాలేదు.

దేశంలోని మూలమూలన ఉన్న గాంధేయవాదులు మోదీ వ్యతిరేక పోరాటంలో రాహుల్‌గాంధీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నా. గాంధీ ఆలోచనధారతో ఉన్న మనమంతా గాడ్సే వారసులను, మోదీని ఓడించాలి. రైతులు, యువత, మహిళల కోసం సీడబ్ల్యూసీలో సాగిన చర్చలపై ఆశతో నేను ఇక్కడి నుంచి వెనక్కు వెళుతున్నా.

తెలంగాణలో మేం బీజేపీకి అవకాశం ఇవ్వం. గుజరాత్ గడ్డపై నుంచి నేను చెబుతున్నా. మేం నిజాం ప్రభుత్వం కింద ఉన్నప్పుడు జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో వల్లభభాయ్ పటేల్ నేతృత్వంలో మాకు స్వాతంత్ర్యం వచ్చింది. అందుకే గుజరాత్ ప్రజలతో, వల్లభాయ్ పటేల్ వారసులతో మా తెలంగాణ ప్రజలకు సంబంధం ఉంది.

మాకు స్వాతంత్ర్యం ప్రసాదించిన వల్లభాయ్ పటేల్‌తో మాకు హృదయపూర్వకమైన బంధం ఉంది. మాకు స్వాతంత్ర్యం వల్లభాయ్ పటేల్ ఇచ్చారు. తెలంగాణను మాకు సోనియా గాంధీ అందించింది. వల్లభాయ్ పటేల్ భూమి నుంచి నేను ఒక్కటే చెబుతున్నా. సోనియా గాంధీ నాయకత్వంలో మేం బీజేపీని తెలంగాణలో అడుగుపెట్టనివ్వం. బీజేపీని అడ్డుకుంటాం. వారిని ఎవరూ క్షమించరు.

గాంధీజీ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దండి సత్యాగ్రహంతో పాటు 30 ఏళ్ల పాటు అనేక పోరాటాలు చేశారు. కానీ బ్రిటిష్‌వాళ్లు ఎప్పుడూ గాంధీజీ మీద లాఠీ ప్రయోగం చేయలేదు. స్వాతంత్ర్యం వచ్చిన ఆరు నెలల్లోనే గాడ్సే వారసులు గాంధీజీపై తుటా పేల్చి ఆయనను హత్య చేశారు.

బ్రిటిషర్ల కంటే బీజేపీ నాయకులు ప్రమాదకారులు. బ్రిటిషర్లను దేశం నుంచి తరిమికొట్టినట్లే రాహుల్ గాంధీ నాయకత్వంలో మనమంతా బీజేపీని దేశం నుంచి తరిమికొట్టాలి. మోదీకి వ్యతిరేకంగా పోరాడేందుకు మనమంతా సిద్దంగా ఉండాలి.

తెలంగాణలో బీజేపీని అడ్డుకునేందుకు, ఓడించేందుకు మేం ఇక్కడి నుంచి ఆశను, ఆదేశాన్ని తీసుకొని వెళుతున్నాం. రానున్న రోజుల్లో బీజేపీని ఓడించే బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, గాంధీ వారసులు ఇక్కడి నుంచి తీసుకొని వెళ్లాలని నా విజ్ఞప్తి.

# ఆర్థిక శాఖలో డైరక్టర్ పంచాయతీకి తెర

మొదటి పేజీ తరువాయి..

ఈ– ఆఫీసులో పంపకపోవడమేనంటున్నారు. దీనిపై ఉద్యోగ సంఘాలు తాడో పేడో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

ఇదిలాఉండగా.. ఆడిట్ డిపార్టుమెంట్‌పై ఆర్థిక మంత్రి పేషీతోపాటు, మరో ఇద్దరు ఐఏఎస్ పేషీల నుంచి విపరీతమైన సిఫార్సులు వస్తున్నాయని ఉద్యోగులు చెబుతున్నారు.

బహుశా హరిప్రకాష్‌రెడ్డి ఇచ్చిన ఆ 40 ఆర్డర్లు కూడా, ఆ మూడు పేషీల నుంచి వచ్చినవేనని తాము అనుమానిస్తున్నామని చెప్పారు. ఆ 40 ఆర్డర్లలో ప్రమోషన్లు, డిప్యుటేషన్లు ఉన్నందున.. ఆ మూడు పేషీల నుంచి ఎవరు, ఎవరికి సిఫార్సు చేశారన్నది తేలాల్సి ఉంది.

దీనిని తాము వదిలిపట్టేది లేదని ఓ ఉద్యోగ సంఘం నేత స్పష్టం చేశారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించాలి

- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ



**హైదరాబాద్, మహానాడు:** హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను ప్రస్తుత ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీ యూ డబ్ల్యూ జే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ డిమాండ్ చేశారు.

బుధవారం నాంపల్లిలోని టీఎన్జీవో భవన్లో జరిగిన హైదరాబాద్ అడహక్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరా బాద్ జర్నలిస్టులకు నివాస స్థలాలు అందించే విషయంలో ప్రభుత్వాలు అలసత్వ వైఖరిని అవలంబిస్తున్నాయని, వెంటనే ప్రస్తుత ప్రభుత్వం దీనిపై స్పందించి నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

గత కొంతకాలంగా జర్నలిస్టుల హెల్త్ కార్డులు కార్పొరేట్ వైద్య శాలల్లో పనిచేయటం లేదని, ఈహెచ్ఎస్ తోపాటు జెహెచ్ఎస్ కూడా అన్ని ఆసుపత్రిలో చెల్లుబాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అక్రిడేషన్ కార్డులను తగ్గించే దిశగా ఆలోచనలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇదే జరుగుతే ఆందోళన బాట తప్పదని ఆయన హెచ్చరించారు.

టీ యూ డబ్ల్యూ జే ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్ మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఏర్పడి మే 31 కి 25 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా రజితోత్సవాలు జరుపుకునే దిశగా సంఘం ఆలోచిస్తుందని, అన్ని జిల్లా బాధ్యులకు చర్చించి నిర్ణయాన్ని వెల్లడిస్తామని తెలిపారు.

ఈ మధ్యకాలంలో చత్తీస్ ఘడ్ లాంటి రాష్ట్రంలో జర్నలిస్టులో పెన్షన్ విధానాన్ని పెంచి మరి అమలు చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ విధానాన్ని అందుబాటులోకి తేవాలని కోరారు. కార్యక్రమంలో టి యూ డబ్ల్యూ జే రాష్ట్ర కోశాధికారి పి. యోగానంద్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి రమణ కుమార్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్, రాష్ట్ర నాయకురాలు కవిత తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా టీయూడబ్ల్యూజే నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.

నూతన కమిటీ: అధ్యక్షులుగా: సిహెచ్ రాకేష్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం. మల్లేష్, వి అజయ్, సువర్ణలు, ప్రధాన కార్యదర్శిగా: ఎస్ సోమేశ్వర్, సంయుక్త దర్శులుగా రమేష్, ఆర్ ప్రవీణ్ కుమార్, కార్యనిర్వాహక కార్య దర్శులుగా ఎస్ వెంకట్, ఆర్ వెంకట్, కోశాధికారిగా వి. బాపూరావు, కార్యవర్గ సభ్యులుగా ఎస్ సంతోష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శిగా, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జిగా నవీన్ కుమార్ యారాను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ ప్రకటించారు.

# టీడీపీ పార్టీ కార్యకర్తలే కొండత అండ

- 'లీడర్ విత్ క్యాడర్' కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

**గాజువాక:** టీడీపీ పార్టీ కార్యకర్తలే కొండత అండ.. అటువంటి కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉండేందుకు పార్టీ శ్రీకారం చుట్టింది. వారి



సమస్యల పరిష్కారానికి లీడర్ విత్ క్యాడర్ కార్యక్రమంతో ముందుకు సాగుతుంది. అందులో భాగంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గాజువాకలోని 72 వార్డులో పార్టీ నాయకులు, కార్యకర్తలతో వార్డ్ ఇంఛార్జ్ అక్కిన లక్ష్మణరావు నివాసంలో సమావేశం అయ్యారు.

కార్యకర్తల సమస్యలతో పాటు వార్డు సమస్యలపై ఆరా తీసి.. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, కార్యకర్తల సంక్షేమం కోసం యువ నేత లోకేష్ బాబు, ముఖ్యమంత్రి చంద్రబాబులు నిరంతరం కృషి చేస్తున్నారని.. అందుకే గ్రౌండ్ లెవల్ లో నాయకులు పర్యటించి సమస్యలను తెలుసుకునేందుకు నడుం బిగించినట్లు తెలిపారు.

కార్యకర్తలకోసం ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పాటుతో పాటు.. ఆపత్కాలంలో కార్యకర్తలకు అండగా నిలుస్తున్న పార్టీ ఏదైనా ఉంది అంటే అది టీడీపీ పార్టీనే అన్నారు. అటువంటి పార్టీకి తోడుగా ఉండి.. ప్రతి ఒక్కరూ రాష్ట్రం సంక్షేమం అభివృద్ధిలో భాగస్వాములం కావాలన్నారు. రాష్ట్రంలో వైసీపీ రాక్షసులు చేస్తున్న కుట్రలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించి ప్రజారంజక పాలనకు సహకరించాలని కోరారు.

# వైసీపీ నేతలు నోటి దురుసు తగ్గించుకోకపోతే గుణపాఠం చెబుతాం

- ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మహానాడు:** వైసీపీ నేతలు నోటి దురుసు తగ్గించుకోకపోతే తగిన రీతిలో గుణపాఠం నేర్పుతామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి హెచ్చరించారు. బుధవారం టి.యన్.టి.యుసి నేతలతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి టి.యన్.టి.యుసి నేతలు తీసుకొని వెళ్ళారు. విద్యుత్ కార్మికుల సమస్యలను సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు కార్మికుల సమస్యలను గాలికి వదిలివేసి నేడు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేల వరకు బరితెగించి మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. నిన్నటి వరకు కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూశారని, ఇప్పుడు పార్టీ నేతలను రెచ్చిగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగించి, అలజడి రేపే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఈ సమావేశంలో గుంటుపల్లి శేషగిరిరావు, మదమంచి శ్రీనివాసరావు, సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, పెనుమర్తి శ్రీనివాసరావు, పుల్లా సుందరం, సాధినేని శ్రీనివాస్ రావు, సాదు కేశవ నాయుడు, గుంజి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాదర్బార్‌లో అర్జీల స్వీకరణ**

పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజాదర్బార్ ను నిర్వహించారు. ప్రజలు, పార్టీ నేతల నుండి ఎమ్మెల్యే అర్జీలు స్వీకరించారు. అవుట్ సోర్స్‌లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులను తమ ప్రాంతానికి దూరంగా విధుల వేయటం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని కోటేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కల్యాణానికి తిరుమల లడ్డూ సిద్ధం

**తిరుమల:** ఒంటిమిట్ట శ్రీ సీతా రాముల కల్యాణానికి విచ్చేసే భక్తులకు అందించేందుకు తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలు సిద్ధమయ్యాయి. తిరుమలలోని శ్రీవారి సేవా సదన్ – 2లో బుధవారం శ్రీవారి సేవకుల సహకారంతో లడ్డూల ప్యాకింగ్ నిర్వహించారు.

డిప్యూటీ ఈవో (జనరల్) శివప్రసాద్, ఏఈవో బాలరాజు ఆధ్వర్యంలో దాదాపు 300 మంది మహిళా, పురుష శ్రీవారి సేవకులు 70



వేల లడ్డూలను ప్యాకింగ్ చేశారు.

కడప జిల్లా ఒంటిమిట్టలో జరుగుతున్న శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11వ తేదీ సాయంత్రం 6:30 నుంచి 8:30 గంటల మధ్య అత్యంత వైభవంగా జరిగే రాష్ట్ర పండుగ శ్రీ సీతా రాముల కల్యాణంలో పాల్గొనే భక్తులకు ఈ లడ్డూలను ప్రసాదంగా అందజేయనున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీవారి సేవా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# విజయవాడ తూర్పు నియోజకవర్గ బీజేపీ క్రియాశీల సభ్యుల సమావేశం

**విజయవాడ:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విజయవాడ తూర్పు నియోజకవర్గ క్రియాశీల సభ్యుల సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి ఆంధ్ర ప్రదేశ్ సంఘటన మంత్రి మధుకర్ జీ, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ , బిజెపి స్టేట్ మీడియా ఇన్ ఛార్జ్ పాతూరి నాగభూషణం పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పరిపాలన, సాధించిన విజయాల గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వేదికపై పొత్తంశెట్టి నాగేశ్వరరావు, కోలపల్లి గణేష్, సయ్యద్ బాషా, కాకాణి తరుణ్ తదితరులు పాల్గొని మిగతా రెండు అంశాలపై వక్తలు మాట్లాడారు.



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 10, ఏప్రిల్ 2025


## దేశానికి తెలంగాణ దారి చూపింది

- రేవంత్ బీసీ బిల్లు కేంద్రానికి పంపించారు
- అయినా కేంద్రం చర్యలేవీ?
- వక్ఫ్ సవరణ చట్టం మత స్వేచ్ఛపై దాడి
- దేశాన్ని ఎక్స్‌రే తీయాలి
- అహ్మదాబాద్ ఏఐసీసీ సమావేశంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ



**అహ్మదాబాద్:** బీసీల రిజర్వేషన్లను పెంచుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రానికి బిల్లు చినప్పటికీ, కేంద్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. తెలంగాణలో కులగణన విజయవంతంగా నిర్వహించారని, దీని ఆధారంగా రిజర్వేషన్లు పెంచే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు.

తెలంగాణలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఉంటే, సంపద మాత్రం వారి చేతిలో లేదని అన్నారు. దేశంలో కులగణన చేపట్టాలని ప్రధాని మోదీని కోరితే తిరస్కరించారని ఆరోపించారు. వక్ఫ్ సవరణ చట్టం మత స్వేచ్ఛపై దాడి అని విమర్శించారు. చనిపోయాక తన గురించి ప్రజలు ఏం ఆలోచిస్తారనేది అనవసర మని, తాను అనుకున్న పనులు పూర్తిచేశాక ప్రజలు తనను మరిచి పోయినా ఫర్వాలేదని అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అక్రమాల ద్వారా గెలిచిందని ఆరెస్సెస్, బీజేపీ నిత్యం రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయని ఆయన అన్నారు.

అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశ సమస్యలు తీర్చాలంటే దేశాన్ని ఎక్స్‌రే తీయాలని అన్నారు. దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. వారి సమస్యలు పరిష్కరించేందుకు కేంద్రం సిద్ధంగా లేదని ఆరోపించారు. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంత ఉందో తెలుస్తుందని, ఈ విషయంలో దేశానికి తెలంగాణ దారి చూపిందని వ్యాఖ్యానించారు. రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదనే నిబంధనను తొలగిస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.


మోదీ ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా విక్రయిస్తున్నారని, రాహుల్ గాంధీ వాటిని కేవలం ఇద్దరు వ్యాపారవేత్తలకే అప్పగిస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు.

## జగన్ భాష ఎవరు వాడలేదు...

- మాజీ సీఎం వ్యాఖ్యలను ఖండించిన రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం

**గుంటూరు, మహానాడు:** పోలీసులపై జగన్ వ్యాఖ్యలను ఏపీ రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాళహస్తి సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు.

ఈ మేరకు ఆయన మంగళవారం ఇక్కడి సంఘం కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గతంలో అనేకమంది ముఖ్య మంత్రులు రాష్ట్రాన్ని పాలిం చినా, ఈ తరహా భాష ఎవరు వాడలేదన్నారు. జగన్ వ్యాఖ్యలు పోలీసు సిబ్బంది మనోభావాలను దెబ్బతీసే విధంగా



ఉన్నాయన్న ఆయన, అధికారులు తప్పు చేస్తే వారిపై చర్యలు తీసుకోవాలని ఉన్నత స్థాయి అధికారులను కోరే అవకాశం ఉంటుందన్నారు.

జగన్ వాడిన భాషను ఎవరు హర్షించరని ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా ఎవరిని తూలనాడి మాట్లాడకూడదు అని హితవు పలికారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ తరహా పరిస్థితిని గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. ఇది ఏమాత్రం మంచి పద్ధతి కాదని జగన్ మాటలు పోలీసు వ్యవస్థను కించపరిచే విధంగా ఉన్నాయన్నారు.

## కేసీఆర్‌ది సాగు భాష..రేవంత్ రెడ్డిది చావు భాష

- కేసీఆర్ తెలంగాణను నిలబెట్టిండు, రేవంత్ రెడ్డి తెలంగాణను పడగొట్టిండు.
- ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయింది
- ఢిల్లీలో బిసి సభకు రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉండి కూడా ధర్నాకు రాలేదు
- ఈ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి ఆదేశించిందట.. ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించుకుంటారంట
- రేవంత్ రెడ్డి పెట్టింది తప్పుడు కేసులని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పినట్టే కదా?
- రేవంత్ రెడ్డి హెచ్‌సీయూ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి
- రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో ఈగలు కొట్టుకునే పరిస్థితి ఏర్పడింది
- పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదర్శ్ రెడ్డి పాదయాత్ర అనంతరం సిద్ధి వినాయక దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు

**సంగారెడ్డి:** రాష్ట్రమంతా కూడా కేసీఆర్ వైపు చూస్తున్నది. ఏడాది పాలనలో ప్రజలకు పాలేవో నీళ్ళేవో అర్థం అయిపోయింది. రేవంత్ రెడ్డివి మాటలు తప్ప చేతలు లేవు అన్నది ప్రజలకు అర్థమయిపోయింది. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అయినా నెరవేర్చారా.? నో ఎల్ఆర్ఎస్ అని అన్నారు. కానీ ఇప్పుడు ఎల్ఆర్ఎస్ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు.

మేము వస్తే ఫార్మాసిటీ భూములన్ని రైతులకు వాపసిస్తామని అన్నారు. ఇప్పుడేమో 16 వేల ఎకరాలు ఫార్మా సిటీ కోసం స్వీకరిస్తామని ప్రకటించారు. జీవో 58,59 కింద ఇదే పటాన్చెరువు నియోజకవర్గంలో వేల మంది పేదలకు పట్టాలు పంపిణీ చేశాం. ఈరోజు రేవంత్ రెడ్డి వచ్చినాక 58, 59 జీవో బందు పెట్టిండు. పైసలు కట్టినోళ్లకు కూడా పట్టాలు ఇవ్వడం లేదు. రైతుబంధు కేసీఆర్ 10,000 ఇస్తుండు. నేనొస్తే 15,000 ఇస్తానన్నాడు. కొండ నాలుకకు మందు ఇస్తే ఉన్న నాలుక పోయినట్టు అయింది. 15,000 కాదు కదా కేసీఆర్ ఇచ్చిన 10,000కి కూడా ఇప్పుడు దిక్కులేదు. వానకాలం రైతుబంధు యాసంగి రైతుబంధు 40 పైసలు మందమేసి 60 పైసలు ఎగ్గొట్టిండు.

వానకాలం రైతుబంధు 9,000 కోట్లు యాసంగి రైతుబంధు 5,000 కోట్లు. రెండు కలిపితే 14వేల కోట్లను రైతుబంధు కింద రేవంత్ రెడ్డి ఎగ్గొట్టిండు. రుణమాఫీ అసలు ఇయ్యాల్సింది 49 వేల కోట్లు, అసెంబ్లీలో చెప్పింది 31 వేల కోట్లు, ఇచ్చింది 15, 16 వేల కోట్లు కూడా లేదు. వానకాలం యాసంగికి ఎగ్గొట్టిన రైతుబంధు డబ్బులు 14,000 కోట్లు రుణమాఫీకి పెట్టిండు. 50% రుణమాఫీ కూడా కాలేదు, రైతుబంధు రాలే, 4000 పెన్షన్ రాలే, అక్కచెల్లెళ్లకు మహాలక్ష్మి పెన్షన్ రాలే. కెసిఆర్ ఎన్నికల హామీ ఇవ్వకపోయినా, 13 లక్షల పేదింటి ఆడపిల్లల కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించారు.ఇప్పుడు పెళ్లయి పిల్లలు పుట్టినా కల్యాణ లక్ష్మి చెక్కు లేదు తులం బంగారం పూసే లేదు.

కేసీఆర్ తెలంగాణను నిలబెట్టిండు, రేవంత్ రెడ్డి తెలంగాణను పడగొట్టిండు. రాష్ట్ర జీఎస్టీ ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది. కేసీఆర్ గారు ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం 12 శాతం జీఎస్టీ వృద్ధిరేటు ఉండేది. దేశ జీఎస్టీ కంటే సగానికి తెలంగాణ జిఎస్టి వృద్ధిరేటు పడిపోయింది. దేశం 10 శాతం జీఎస్టీ వృద్ధిరేటు సాధిస్తే తెలంగాణ కేవలం 5% మాత్రమే వృద్ధిరేటు సాధించింది.

కేసీఆర్ ఉన్నప్పుడు దేశ జిఎస్టి వృద్ధి రేటు కంటే ఎప్పుడూ ఎక్కువగానే ఉన్నాం తప్ప తక్కువగా లేం. కేసీఆర్ చెట్లు పెడితే రేవంత్ రెడ్డి వాటిని నరుకుతున్నాడు. మొన్న అగ్రికల్చర్ యూనివర్సిటీలో 100 ఎకరాల భూమి తీసుకొని అక్కడ చెట్లని నరికేసిండు. నిన్న హెచ్ సీయు భూముల్లో 400 ఎకరాల అడవుల్లోనూ నరికి మూగజీవుల పాపం కట్టుకున్నాడు. ఏం పాపం చేశాయని మూగజీవాల ఉసురు పోసుకుంటున్నావు రేవంత్ రెడ్డి?

హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూలగొట్టాడు రేవంత్ రెడ్డి. ఒక చిన్న పిల్ల వాళ్ళ నాన్న కొనిచ్చిన వాటర్ బాటిల్ తీసుకొని వస్తాను అన్నా వినకుండా ఇల్లును కూలగొట్టారు. కేసీఆర్ ది సాగు భాష అయితే రేవంత్ రెడ్డిది చావు భాష. కేసీఆర్ ఎప్పుడు మాట్లాడిన మిషన్ కాకతీయ కింద చెరువులు బాగు చేయాలి అనేది. ప్రాజెక్టుల నిర్మాణం చేసి రైతులకు నీళ్లు



అందించాలని చెప్పేది.

రేవంత్ రెడ్డి మాట్లాడితే పేగులు మెడలో వేసుకుంటా, తొక్కుతా చంపుతా తొడలదర కొడతా ఇలాంటి భాష రేవంత్ రెడ్డిది. ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయింది. ఢిల్లీలో బిసి సభకు రాహుల్ గాంధీని తీసుకొని వస్తా పార్లమెంట్లో బిల్లు ఆమోదింప చేస్తా అని అన్నాడు.వీళ్ళ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉండి కూడా ధర్నాకు రాలేదు.

రాహుల్ గాంధీ, సోనియాగాంధీ మరుసటి రోజు రేవంత్ రెడ్డి లేకుండా పిసిసి అధ్యక్షులతో ఉపముఖ్యమంత్రితో ఫోటోలు దిగారు. ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మొన్న ఒక స్టేట్మెంట్ ఇచ్చాడు. హెచ్ యు విద్యార్థుల మీద పెట్టిన కేసులు ఎత్తేస్తున్నామని ప్రకటించారు. ఈ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి ఆదేశించిందట ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించుకుంటారంట. ముఖ్యమంత్రి హోంమంత్రి రేవంత్ రెడ్డి కేసులు పెడితే ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించుకుంటాడు అంట.

ఇదేమి రాజ్యం. తోక కుక్క నాడిస్తున్నదా కుక్క తోక నాడిస్తున్నదా అర్థం కావడం లేదు. రేవంత్ రెడ్డి పెట్టింది తప్పుడు కేసులని ఉపముఖ్యమంత్రి బట్టి భట్టి విక్రమార్క చెప్పినట్టే కదా? హెచ్ యు విద్యార్థులపై అక్రమంగా కేసులు పెట్టారు అని విడుదల చేసినట్టే కదా? అక్రమ కేసులో పెట్టినందుకు రాష్ట్ర హోం మంత్రిగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి హెచ్ యు విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి.

రేవంత్ రెడ్డి పాలన సగం సగం ఆగమాగం. ఏది చూసినా సగం సగం అంతా ఆగమాగం. మూసీ మూసీ అన్నాడు మూడు నెల్లూరుకెడు ఎల్లేలుకల పడ్డడు. హైడ్రా హైడ్రా అని ఆర్నెల్లు ఉరికిండు వెల్లకిలబడ్డాడు. దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి పంద్రాగస్టు కల్లా రుణమాఫీ చేస్తామని చెప్పి చేయలేదు. రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో ఈగలు కొట్టుకునే పరిస్థితి ఏర్పడింది. కాంపౌండ్ లో గిరాకి లేదు, రిజిస్ట్రేషన్ ఆఫీసులకు ఆదాయం లేదు.

కేసీఆర్ పాలనలో రియల్ ఎస్టేట్ పెరుగుడే పెరుగుడు రేవంత్ రెడ్డి పాలనలో దిగుడే దిగుడు. ఏమనంటే ఆర్ఆర్ టాక్స్. మెట్రో రైల్ వద్దన్నాడు, ఫార్మాసిటీ వద్దన్నాడు. ఎటువంటి తెలంగాణను రేవంత్ రెడ్డి ఎట్లా చేస్తున్నాడు?

ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదనా చారి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ గారు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, పటాన్చెరువు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.












## లక్ష్మీ నరసింహస్వామి పార్కును ప్రారంభించిన మంత్రి లోకేష్

- త్వరలో రూ.9 కోట్లతో అభివృద్ధి పనులు

**మంగళగిరి, మహానాడు:**


మంగళగిరి ఎస్ఎల్ఎన్ కాలనీలో అభివృద్ధి చేసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి పార్కు(ఎస్ఎల్ఎన్ పార్క్)ను మంత్రి నారా లోకేష్ బుధవారం ప్రారంభించారు. 0.35 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ పార్క్‌ను రూ.1.06 కోట్లతో అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా లోకేష్ స్థానికులతో మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో దాదాపు 30కి పైగా పార్కులు, చెరువులను దశలవారీగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు.

మంగళగిరిలోని టిడ్కో పార్క్ ను రూ.9 కోట్లతో అభివృద్ధి చేయాలని నిర్ణయించాం, ఇందుకు సంబంధించిన పనులను కూడా ఈనెలలోనే ప్రారంభిస్తామని చెప్పారు. నులకపేట, చినకాకానిలో లేక్ పార్కులను కూడా అభివృద్ధి చేసి వాకర్స్ కి అందుబాటులోకి తెస్తామని లోకేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కూటమి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

















జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 10, ఏప్రిల్ 2025 ||









**అమరావతి రాజధానిలోని వెలగపూడిలో సీఎం చంద్రబాబు నాయుడు ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు, నారా లోకేష్ దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.**













## కస్టోడియల్ టార్చర్ జగన్ సంస్కృతి!

- హెూం మంత్రి అనిత ఫైర్

**విశాఖపట్నం, మహానాడు:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై హెూంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి డ్రామాలాడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజలు 11 సీట్లతో తీర్పిచ్చినా సిగ్గు రాలేదా అంటూ ఫైర్ అయ్యారు. గతంలో ఐపీసీ కన్నా వైసీపీ కోడ్ అమలైందన్నారు. రాప్తాడు నియోజక వర్గానికి వెళ్తున్న జగన్మోహన్ రెడ్డికి అక్కడి పరిస్థితుల దృష్ట్యా 1100 మంది పోలీసులతో రక్షణ ఇచ్చామన్నారు.

250 మంది పోలీసులు హెలిపాడ్ వద్ద ఉన్నారని తెలిపారు. వీఐపీని తీసుకువెళ్లడానికి వీలుకాని హెలి కాప్టర్ 15 నిమిషాల్లో ఎలా ఎగిరి వెళ్లిందని ప్రశ్నించారు. ప్లాన్ ప్రకారం ఇదంతా చేశారని అనిపిస్తోందని వీటన్నింటి పైన విచారణ కొనసాగుతుందని తెలిపారు.

మాట్లాడితే లా అండ్ ఆర్డర్ లేదు లా అండ్ ఆర్డర్ లేదు అంటున్నారని గతంలో చంద్రబాబు బయటికి రాకుండా అడ్డుకున్నారని..ఎయిర్‌పోర్టుల్లో గుండాలను



పెట్టి, అడ్డుకున్నారని గుర్తుచేశారు.

పార్టీ కార్యాలయాల మీద దాడులు చేయించారని.. ఇలాంటివన్నీ చేసింది జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. కస్టోడియల్ టార్చర్ అనేది జగన్మోహన్ రెడ్డి సంస్కృతి అని.. తమది కాదని స్పష్టం చేశారు. గతంలో జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించినందుకు తమ మీద అనేక మంది మీద కేసులుపెట్టారన్నారు. పులి వెందుల ఎమ్మెల్యేగా వన్ ప్లస్ వన్ సెక్యూరిటీ ఇవ్వాలని.. కానీ ఒక మాజీ ముఖ్యమంత్రిగా జగన్‌కు జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇస్తున్నామని చెప్పారు. ఇవ్వాల్సిన భద్రత కన్నా ఎక్కువ భద్రత ఇస్తున్నామని వెల్లడించారు.

పోలీసుల బట్టలు ఊడదీస్తామంటూ మాట్లాడే పద్ధతి సరియైనదేనా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో 2526 హత్యలు జరిగాయని.. అక్కడికి వెళ్తామన్నా కూడా.. తాము ప్రొటెక్షన్ ఇస్తామని తెలిపారు. ఎవరైనా పోలీస్ డిపార్ట్‌మెంట్ మీద శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడినా, పోస్టులు పెట్టినా తగిన విధంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

భద్రతా వైఫల్యం ఆరోపణలపై హెూం మంత్రిగా తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్వయంగా మీటింగ్ పెట్టి.. పార్టీ నిర్ణయాన్ని, ప్రభుత్వం నిర్ణయాన్ని గౌరవించాలని.. ఎవరు బయటకు రావద్దని పిలుపునిచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా హెూంమంత్రి అనిత గుర్తు చేశారు.

## మార్క్ శంకర్‌కు వైద్య పరీక్షలు

**సింగపూర్:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కి సింగపూర్‌లోని ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది. మొన్న రాత్రి హైదరాబాద్ నుంచి సింగపూర్ వెళ్ళిన పవన్ కల్యాణ్ నేరుగా ఆసుపత్రికి చేరుకున్నారు. మార్క్ ను చూశారు. చేతులు, కాళ్ళకు కాలిన గాయాలు కావడంతోపాటు ఊపిరితిత్తులకు పొగ చూరడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్నారు. అక్కడి వైద్యులు, అధికారులతో మాట్లాడారు.

మార్క్ కోలుకొంటున్నాడని, ఊపిరితిత్తుల దగ్గర పొగ పట్టేయడం మూలంగా తలెత్తే ఆరోగ్యపరమైన ఇబ్బందులపై పరీక్షలు చేస్తున్నామని తెలిపారు.

భారత కాలమాన ప్రకారం బుధవారం ఉదయం అత్యవసర వార్డు నుంచి గదికి తీసుకువచ్చారు. మరో మూడు రోజులపాటు వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు చేయాల్సి ఉంటుందని ఆసుపత్రి వైద్యులు చెప్పారు.



సింగపూర్ అసుపత్రిలో కోలుకొంటున్న జనసేనాని తనయుడు మార్క్ శంకర్

## కరుణామూర్తి విన్సెంట్ ఫెర్రర్

- మంత్రి లోకేష్



**అమరావతి, మహానాడు:** అనంత ఆశాజ్యోతి, కరువునేలపై ప్రజలకు అన్ని విధాలా అండగా నిలిచిన కరుణామూర్తి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలు స్మరిస్తూ, స్మృతికి నివాళులర్పిస్తున్నాను అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. స్పెయిన్‌లో పుట్టిన విన్సెంట్ ఫెర్రర్ సేవాభావం అనంతపురం జిల్లావాసులతోపాటు తెలంగాణ రాష్ట్రంలో చాలా ప్రాంతాల ప్రజలకు ఫాదర్‌ని చేసింది. ఒక తండ్రిలా సాయం అందిస్తూ..విద్య, వైద్య, ఉపాధి రంగాల ద్వారా ఎనలేని సేవలు అందించిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ కారణజన్ముడు. పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబు ఆలోచన నుంచి పుట్టి అమలవుతున్న పీ4 విధానానికి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ లాంటి మహనీయుల స్వచ్ఛంద సేవలే ఆదర్శమన్నారు.

## 2019- 24 మధ్య కాలంలో వైసీపీ గుప్పెట్లో మద్యం విధానం!

- జగన్ పాలసీతో అంతా అస్తవ్యస్తం
- ఎన్‌ఫోర్సుమెంట్ లేకుండా మద్యం అక్రమ వ్యాపారం
- కూటమి వచ్చాక సమస్తం ప్రక్షాళన
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**తిరుపతి, మహానాడు:** 2014–19 మధ్య ప్రజలకు ఇబ్బంది లేని విధంగా ఎక్సైజ్ పాలసీ తీసుకొచ్చి అమలు చేశాం. 2019– 24 మధ్య కాలంలో ఐదేళ్లు ఎక్సైజ్ వ్యవస్థను నాశనం చేశారు. మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చి.. మద్యం వ్యాపారం మొత్తాన్ని చేతుల్లోకి తీసుకున్నారు. కొత్త పాలసీ పేరుతో వ్యవస్థ మొత్తాన్ని విచ్ఛిన్నం చేశారని రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజి అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. పద్మావతి యూనివర్సిటీలో ఎక్సైజ్ అధికారుల రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశంలో మంత్రి పాల్గొని, మాట్లాడారు. రాష్ట్రంలోని డిస్టిలరీల నుండి మద్యం షాపుల వరకు మొత్తాన్ని హస్తగతం చేసుకున్నారు. ఎన్ ఫోర్సు మెంట్ లేకుండా చేసి మద్యం అక్రమ వ్యాపారాలకు తెరలేపారని విమర్శించారు. మంత్రి ఇంకా ఏమన్నారంటే...

మల్టీ నేషనల్ బ్రాండ్స్ మొత్తాన్ని మార్కెట్ నుంచి దూరం చేసి, జే బ్రాండ్లను తీసుకొచ్చి ప్రజల నెత్తిన రుద్దారు. జగన్ రెడ్డి అమలు చేసిన మద్యం విధానంతో ప్రభుత్వ ఆదాయం.. ప్రజల ఆరోగ్యం రెండూ తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఏపీలో నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులో లేకపోవడంతో పొరుగు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా పెరిగింది. సరిహద్దు రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలు పెరగగా మన రాష్ట్రంలో మద్యం ఆదాయం తీవ్రంగా కోల్పోయాం. జే బ్రాండ్ల కారణంగా లక్షల మంది అనారోగ్యం బారిన పడగా, వేలాది మంది కిడ్నీ, లివర్ సమస్యలతో ప్రాణాలు కోల్పోయారు. కూటమి అధికారంలోకి వచ్చాక నూతన మద్యం పాలసీ ద్వారా జే బ్రాండ్లకు స్వస్తి పలకడం జరిగింది.

ఆరు రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం పాలసీని అధ్యయనం చేసి నూతన పాలసీకి శ్రీకారం చుట్టాం. అత్యంత పారదర్శకంగా డ్రా నిర్వహించి మద్యం షాపుల్ని కేటాయించాం. పారదర్శక లైసెన్స్ కేటాయింపు కారణంగా సుమారు 90వేల దరఖాస్తులు రాగా, రూ.1800 కోట్ల ఆదాయం వచ్చింది. పాత బ్రాండ్లను తిరిగి పునరుద్ధరించాం. ప్రజలకు ఆరోగ్యం.. ప్రభుత్వానికి ఆదాయం కాపాడే విధంగా పాలసీని తీసుకొచ్చాం. 350కి పైగా బ్రాండ్లు ఏపీలో ప్రజలకు




అందుబాటులోకి తీసుకొచ్చాం.

మద్యం ధరలను కూడా పొరుగు రాష్ట్రాలతో సమానంగా చేయడం వలన అక్రమ రవాణా ఆగింది. గతంలో ఉన్న బెల్టు షాపులపై కూడా తీసుకోవడంతో దాదాపు నిర్మూలించాం. గత ఐదేళ్లు ఎక్సైజ్ శాఖను విచ్ఛిన్నం చేసి ఎస్ఈబీ ఏర్పాటుతో ఎన్ఫోర్స్మెంట్ కూడా సరిగా లేకుండా పోయింది. నవోదయం 2.0 ద్వారా సారా రహిత రాష్ట్రంగా ఏపీని మార్చేలా చర్యలు తీసుకుంటున్నాం. మొన్నటి వరకు గంజాయి అక్రమ రవాణా కారణంగా యువత జీవితాలు చిత్తయ్యాయి. గంజాయి నిర్మూలన కోసం హెూమ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేకంగా ఈగల్ టీంలను ఏర్పాటు చేసుకున్నాం. టూరిజం పెంపు కోసం 3స్టార్ హెూటల్ కి లైసెన్స్ ఫీజు తగ్గించేలా నిర్ణయం తీసుకున్నాం.

గతంలో మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి 32 వేల కోట్ల అప్పులు చేశారు. గత ఐదేళ్ల అక్రమాల గురించి ఆ పార్టీ నేతలే బట్టబయలు చేశారు. మొన్నటి వరకు పార్టీలో నెంబర్ 2గా ఉన్న విజయసాయి రెడ్డి స్కాం జరిగిందని బయట పెట్టారు. క్యాష్ అండ్ క్యారీ విధానంతో దాదాపు లక్ష కోట్ల లావాదేవీలు జరగడంపై సీఐడీ విచారణ జరుగుతోంది. కానీ కూటమి పాలనలో అన్ని షాపుల్లో డిజిటల్ పేమెంట్స్ అందుబాటులో ఉంచి పారదర్శకతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. మరోవైపు ఆన్ లైన్ ఇండెంట్, ట్రాక్ అండ్ ట్రేస్ విధానంతో పారదర్శకతకు శ్రీకారం చుట్టాం. బెల్ట్ షాప్ ఉంటే... మద్యం సరఫరా చేసిన వాళ్లపై కఠినమైన చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

5

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 10, ఏప్రిల్ 2025


## మహిళా పోలీసుల బట్టలు కూడా ఊడదీస్తారా?

- జగన్‌పై మహిళా పోలీస్ ఫైర్
- వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని ఏపీ పోలీసు అధికారుల సంఘం డిమాండ్

**అమరావతి:** "పోలీసులందరి బట్టలు ఊడదిస్తానని మాజీ ముఖ్యమంత్రి జగన్ అన్న మాటలు, మహిళా పోలీసుల బట్టలు కూడా ఊడదీస్తామనే విధంగా ఉన్నాయి. మహిళల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయి. పోలీసుల్లో మహిళలు కూడా ఉన్నారనే విషయం జగన్ కు తెలియదా? ముఖ్యమంత్రిగా పని చేసిన మీరే ఇలా మాట్లాడితే, పబ్లిక్‌లో అందరూ ఏమనుకుంటారనే దాన్ని మీరే ఆలోచించాలి. తన వ్యాఖ్యలను జగన్ వెనక్కి తీసుకోవాలని పోలీసు అధికారుల సంఘం తరపున డిమాండ్ చేస్తున్నా" అని మహిళా పోలీసు అధికారిణి భవాని డిమాండ్ చేశారు.

పోలీసుల బట్టలు ఊడదీస్తామన్న వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యలపై ఏపీ పోలీసు అధికారుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించిన పోలీసు అధికారుల సంఘం జగన్ వ్యాఖ్యలను ఖండించింది.



## నవజాత శిశువులపై ప్రత్యేక దృష్టి సారించండి

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్

**విజయవాడ:** నవజాత శిశువుల అనారోగ్య పరిస్థితులపై వైద్యులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచించింది,బుధవారం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు, సభ్యులు గొండు సీతారాం,కుమారి ఆదిలక్ష్మి త్రిపర్ణ, జంగం రాజేంద్ర ప్రసాద్ లు సందర్శించారు.

ఆసుపత్రిలో గత 3 ఏళ్ళు నుండి నేటి వరకు నమోదైన నవజాత శిశువులు వివరాలు,వారు పొందిన వైద్య విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. నవ జాత శిశువుల తల్లిదండ్రులతో మాట్లాడారు. అనంతరం కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు మాట్లాడుతూ ,రాష్ట్రంలోని ప్రధాన ఆసుపత్రుల్లోని నవ జాత శిశువుల విభాగాలను సందర్శించి వాటిల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ సిఫారసులు చేయనున్నట్టు చెప్పారు,బాలల హక్కుల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తున్న తమ కమిషన్ ఆసుపత్రుల్లో వివిధ చర్యలకు ప్రణాళికతో కమిషన్ అడుగులు వేస్తున్నట్టు చెప్పారు.



ఈ పర్యటనలో ఆసుపత్రి డిప్యూటీ సివిల్ సర్జన్ ఆర్ఎంఓ. డాక్టర్ యు. శోభ,వైద్యులు సునీత,అశ్వినీ, ఖ్యాతి, సౌజన్య,శేషు బాబు,ఇంచార్జ్ నర్సింగ్ సూపరింటెండెంట్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కాకాణికి హైకోర్టులో ఎదురుదెబ్బ

**అమరావతి,మహానాడు:** క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ముందస్తు బెయిల్‌ను నిరాకరించింది. పోలీసుల అరెస్ట్ నుంచి రక్షణ కల్పించేందుకు హైకోర్టు నిరాకరించింది. తనపై నమోదైన కేసును కొట్టి వేయాలంటూ ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై విచారణను 2 వారాలకు వాయిదా వేసింది.



## జగన్...ఇదేనా నీ సభ్యత?

- చంద్రబాబు, లోకేశ్‌ను చూసి హుందాగా వ్యవహరించడం నేర్చుకో
- వైసీపీ పాలనలో ఎన్నో హత్యలు
- వేధింపులు తాళలేక ఆత్మహత్యలకు అభాగ్యులు
- వారందరినీ ఆనాడెందు పరామర్శించ లేదు..?
- శవ రాజకీయాలు నీకు అలవాటే...
- తండ్రి, చిన్నాన్న శవాలతో రాజకీయాలు చేశావ్
- పోలీసులను తిట్టడానికే పాపిరెడ్డిపల్లి వచ్చావా..?
- వారే లేకుంటే తిరిగి ఇంటికి వెళ్లేవాడివా..?
- జగన్‌పై మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం

**పెనుకొండ:** బాధ్యతగా వ్యవహరించాల్సిన మాజీ ముఖ్యమంత్రిజగన్ దిగజారుడు మాటలు మాట్లాడడం బాధాకరమని పోలీసుల బట్టలు ఊడదీసి కొడతామనడం ఎంతవరకు సబబు అని, భావి తరాలకు ఆయన ఏమి చెప్పదలచుకున్నారని, ఇదేనా నీ సభ్యత అని జగన్ ను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి మంత్రి సవిత ప్రశ్నించారు.

ప్రజలను రెచ్చగొట్టడానికి, మీ ఉనికిని చాటు కోడానికి పాపిరెడ్డిపల్లికి వచ్చారన్న అందరికీ తెలుసన్నారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో బుధవారం ఆమె మాట్లాడారు. జగన్ పాలనను చూసి వైసీపీని 11 సీట్లకు ప్రజలు పరిమితం చేశారని, అధికారంలో 30 ఏళ్లు అధికారంలో ఉంటామని కలలుగన్నారని, ఆ కలలు కల్లలు కావడంతో ఆయన కు మతిభ్రమించిందని మంత్రి ఎద్దేవా చేశారు. మీరు హుందా వ్యవహరిస్తూ, తగిన సలహాలు సూచనలు అందజేస్తే పరిశీలిస్తామన్నారు. అంతేగాని, ప్రజలను రెచ్చగొట్టేలా, వ్యవస్థలను కించపరిచేలా మాట్లాడితే సహించేది లేదన్నారు.

### జగన్‌కు శవ రాజకీయాలు అలవాటే...


ముందు నుంచీ జగన్‌కు శవ రాజకీయాలు అలవాటుగా మారాయని మంత్రి సవిత అన్నారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి దుర్మరణం ఘటనను కూడా రాజకీయానికి వాడుకున్నారన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే వైఎస్ మృతి చెందిన ప్రాంతానికి గాని, మృతదేహాన్ని తీసుకొచ్చిన సమయంలోకి కర్నూలుకు గాని, ఎయిర్ పోర్టుకు తీసుకొచ్చినప్పుడుగాని జగన్ అక్కడికి రాలేదన్నారు. తండ్రిలేని వాడనంటూ హైదరాబాద్‌లో ఉండి సీఎం కావడానికి శవ రాజకీయాలకు తెర తీశారన్నారు. తరవాత చిన్నాన్న వైఎస్ వివేకానంద హత్య ఘటనను కూడా రాజకీయం చేసుకుని లబ్ధిపొందారన్నారు. జగన్‌కు శవ రాజకీయాలు అలవాటుగా మారాయన్నారు.

### ఆనాడు ఎందుకు పరామర్శించలేదు?

సీఎం జగన్‌గా ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎందరో బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారెందరో హత్యలకు గురయ్యారని, మరెందరో అమాయకులు వేధింపులు తాళలేక బలవన్మరణాలకు పాల్పడ్డారని మంత్రి సవిత తెలిపారు. తన అక్కను వేధిస్తున్నారని ప్రశ్నించిన తమ్ముడిని పెట్రోల్ వేసి తగుల బెట్టారన్నారు. కర్నూలులో వైసీపీ దౌర్జన్యాలను తాళలేక ఓ కుటుంబం మొత్తం రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడిందన్నారు.

మీ పాలనలో కురుబ అలివేలమ్మను జుట్టు కత్తిరించి, వైసీపీ నాయకులు కొట్టి కొట్టి ఇబ్బందులు పెట్టారని, కురుబ అక్కులప్ప, కురుబ నాగరాజును ఇళ్ల నుంచి బయటకురాకుండా ఎంతగానో వేధించారని అన్నారు. బిత్తపల్లి మండల పత్యాపురం గ్రామంలో రాజు అనే వ్యక్తిని వైసీపీ గూండాలు కిరాతకంగా చంపేశారన్నారు. మిల్క్ డెయిరీ డీడీ కురుబ శ్రీనివాసులపై తప్పుడు కేసులు పెట్టించి... వేధించి ఆయన మరణానికి అప్పటి వైసీపీ నాయకులు కారణమయ్యారన్నారు.

వైసీపీ అక్రమాలను ప్రశ్నించిన ఎండీ నాగ భూషణంను ఉద్యోగం నుంచి వెళ్లిపోయేలా మానసిక



వేదనకు గురిచేశారన్నారు. వారెవరినీ ఆనాడు ఎందుకు పరామర్శించలేదని జగన్ ను మంత్రి సవిత ప్రశ్నించారు. ఆనాడు కురుబలకు ఎంతో అన్యాయం జరుగుతున్నా ఏనాడూ స్థానిక వైసీపీ నాయకులుగాని, కురుబ సంఘ నాయకులుగాని ప్రశ్నించిన పాపాన పోలేదన్నారు. తామ పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజల గురించి పోరాడతామన్నారు.

### పోలీసులే లేకుంటే తిరిగి వెళ్లేవాడివా?

2014-19 మధ్య జగన్ పాదయాత్రకు పోలీసులే భద్రత కల్పించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఆనాడు పోలీసులు తమ ప్రాణాలు ఫణంగా పెట్టి జగన్ కు రక్షణ కల్పించారన్నారు. 2019-24లో పోలీసులకు ఇష్టం లేకపోయినా వారి మెడపై కత్తిపెట్టి రాజ్యాంగ విరుద్ధమైన పనులు చేయించుకున్నారని ఆరోపించారు.

అధికారం కోల్పోయాక, పోలీసులు తమ విధులు నిర్వహిస్తుంటే, వారిపై అసభ్యకరంగా మాట్లాడడం సరికాదని, సంస్కారం నేర్చుకోవాలని జగన్ కు హితబోధ చేశారు. పాపిరెడ్డిపల్లి నుంచి జగన్ ఇంటికి వెళ్లడానికి కూడా పోలీసుల రక్షణే అవసరమైందన్న విషయం కూడా గుర్తించుకోవాలని అన్నారు. పరామర్శకు వచ్చారా... పోలీసులను తిట్టడానికి వచ్చారా..? అని జగన్‌ను మంత్రి సవిత ప్రశ్నించారు.

### చంద్రబాబు, లోకేశ్‌ను చూసి నేర్చుకో..

అయిదేళ్ల పాటు ప్రతిపక్ష నాయకుడిగా సీఎం చంద్రబాబునాయుడు ఎంతో హుందాగా వ్యవహరించారని మంత్రి సవిత తెలిపారు. ప్రజావేదిక కూల్చినప్పుడుగాని, అనపర్తిలో ఆరు కిలోమీటర్లు నడిపించినప్పుడుగాని, రాజకీయ హత్యలు జరిగినప్పుడుగాని ఎంతో హుందాగా వ్యవహరిస్తూ ప్రభుత్వాన్ని నిలదీసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. మంత్రి నారా లోకేశ్ ను యువగళం పాదయాత్రలో అడగడుగునా అడ్డుకున్నారన్నారు. మైక్ ఇవ్వకుండా, నిలబడనీయకుండా చేశారన్నారు. ఆరోజు లోకేశ్ రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించిన విషయాన్ని గుర్తు చేశారు. చంద్రబాబు, లోకేశ్ లను చూసి హుందాగా ఎలా వ్యవహరించాలో నేర్చుకోవాలని జగన్‌కు మంత్రి సవిత హితవు పలికారు.

### నిందితులను కఠినంగా శిక్షిస్తాం

పాపిరెడ్డి పల్లిలో జరిగిన ఘటన బాధాకరమని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. ఆ ఘటనలో బాధ్యులను గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వారెంత స్థాయి వ్యక్తులైనా కఠినంగా శిక్షిస్తామన్నారు. సీఎం చంద్రబాబు సైతం తక్షణమే స్పందిస్తూ, బాధిత కుటుంబాలను పరా మర్శిస్తూ భరోసానిస్తున్నారన్నారు. నిందితుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారన్నారు

## భూటాన్, పాకిస్తాన్, శ్రీలంకలో కంటే
# ఇండియాలోనే పెట్రో రేట్లు ఎక్కువ

- సిలిండర్ తెచ్చుకోవాలా? సరుకులు కొనుక్కోవాలా?
- దేశ పౌరుల జీవితాలు అతలాకుతలం
- అంతర్జాతీయంగా క్రూడ్ ధరలు తగ్గినా దేశంలో ధరలను కేంద్రం పెంచుకుంటూ పోతుంది
- ఇదేనా కేంద్రం చెప్పిన అచ్చే దిన్?
- కేంద్ర ప్రభుత్వ పెట్రో సెస్ వలన రాష్ట్రాలకు ఆర్థిక అన్యాయం
- పెంచిన పెట్రో, గ్యాస్ ధరలను వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి కేటీఆర్ డిమాండ్
- కేంద్ర పెట్రోలియం మంత్రి హార్దీప్ సింగ్ పూరికి కేటీఆర్ లేఖ

**హైదరాబాద్,మహానాడు:** మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నన్స్ అన్న కేంద్ర ప్రభుత్వ నినాదం "మాక్సిమం టాక్సేషన్, మినిమం రిలీఫ్"గా మారింది. పెట్రో రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోడీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతూ రాష్ట్రాల హక్కులను కబళిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు.

వసూలైన సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా తమ సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు మోడీ ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు.

దేశఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతుంటే అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు.

ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రి హార్దీప్ సింగ్ పూరీకి బహిరంగ లేఖ రాసిన కేటీఆర్, ఇంధన ధరల్లో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన దేశాల్లో ఒకటిగా మనదేశం నిలిచిందని విమర్శించారు. భూటాన్, పాకిస్తాన్, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంకలో కూడా పెట్రో, డిజిల్, ఎల్.పి.జి ధరలు భారత్ లో కంటే



చౌకగా ఉన్నాయని ఎద్దేవా చేశారు.

ఎల్పీజీ సిలిండర్ ధర ?1,100 దాటడం పేద, మధ్యతరగతి ఆడపడుచులకు భరించలేని భారంగా మారిందన్నారు కేటీఆర్. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన ఒక క్రూరమైన జోక్ గా మారిందన్నారు. ఒకప్పుడు ఉజ్వల యోజన కింద సిలిండర్లు తీసుకున్న మహిళలు, పెరిగిన గ్యాస్ ధరలతో మళ్లీ కట్టెలపైనే వంట చేస్తున్నారని చెప్పారు.

గతంలో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు 100 డాలర్లు దాటినప్పుడు కూడా ఇప్పటితో పోలిస్తే దేశంలో ఇంధన ధరలు తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు క్రూడ్ ధరలు తగ్గినప్పటికీ ప్రజలపై భారం పెంచడం దేనికి సంకేతమని కేటీఆర్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులతో పాటు బిజెపి నేతలు అంతా గతంలో పెట్రో ధరలు తగ్గించమని ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయాన్ని కేటీఆర్ తన లేఖలు ప్రస్తావించారు.

కేంద్రం పెంచుతున్న పెట్రోల్ గ్యాస్ ధరల వలన పేద ప్రజల జేబులు ఖాళీ అవుతుండగా ఆయిల్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు చేరుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ధరలు స్థిరంగా ఉంచి, ఓట్లు పండగ అయిపోగానే పెంచడం ప్రజల్ని వంచించడమే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నన్స్ అన్న కేంద్ర ప్రభుత్వ నినాదం "మాక్సిమం టాక్సేషన్, మినిమం రిలీఫ్"గా మారిందని విమర్శించారు.

మోడీ చెప్పిన "అచ్చే దిన్" అంటే ఈఎంఐలు కట్టలేక, ఇంధన బిల్లుల భారం భరించలేక మిడిల్ క్లాస్ సతమతమవడం, సిలిండర్ తెచ్చుకోవాలా? సరుకులు కొనుక్కోవాలా? అన్న మీమాంసలో పేదలు ఉండిపోవడం, రాష్ట్రాలు తమ స్వయంప్రతిపత్తిని కోల్పోవడమేనా అని కేటీఆర్ పశ్నించారు. దేశంలోని కోట్లాది ప్రజల తరపున రాసిన ఈ లేఖలో, ప్రజల తరపున కొన్ని డిమాండ్లను కేంద్రమంత్రి ముందు కేటీఆర్ ఉంచారు.

ఇంధన ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని, కేంద్ర ఎక్సైజ్ సుంకాలను గణనీయంగా తగ్గించి, రాష్ట్రాలకు ఇవ్వని సెస్‌లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ క్రూడ్ ధరలకు అనుగుణంగా పారదర్శక ధరల విధానం అమలు చేయాలన్నారు. ఇంధన పన్నులు, సెస్ వినియోగం, ఆదాయ వాటా వివరాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలని, ఆర్థిక కేంద్రీకరణ విధానాలను విడనాడి, నిజమైన సహకార ఫెడరలిజాన్ని పునరుద్ధరించాలని సూచించారు..

దేశ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన సమయం కేంద్రప్రభుత్వానికి వచ్చిందన్నారు కేటీఆర్. ఆకట్టుకునే నినాదాల వెనుక దాక్కోవడం మాని, అసలైన పని చేయాలన్నారు.

**తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారాలోకేష్ ఆదేశాల మేరకు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ రూరల్ నియోజకవర్గం కో-ఆర్డినేటర్ మరియు మాజీ శాసనసభ్యులు పిల్లి.సత్యనారాయణమూర్తి అనంతలక్ష్మి దంపతులు**




## పవన్ కళ్యాణ్ చొరవతో పంచాయతీ రాజ్‌లో సమూల సంస్కరణలు

**శ్రీకాకుళం:** ఎన్నో ఏళ్లుగా పంచాయితీ రాజ్ వ్యవస్థలో పనిచేస్తున్న పదోన్నతలకు నోచుకోని ఉద్యోగులకు ఎట్టకేలకు ఈ రోజు జీఓ ఎంఎస్ నెంబర్ 35 బుధవారం విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఈజీఓలో ఇంత



వరకు ఎంపిడిఓ కార్యాలయంలో పనిచేస్తున్న పంచాయతీ విస్తరణ అధికారులు క్యాడర్ డిప్యూటీ ఎంపిడిఓలుగా మార్పు చేస్తూ జీ ఓ విడుదల చేశారు.

రాష్ట్రంలో దశాబ్దాలుగా పదోన్నతులకు నోచుకోని వేలాది మంది ఉద్యోగులకు ఉపశమనం లభించింది. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ ఉద్యోగుల సంఘం నేతలు, ఉద్యోగులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. ఇంతవరకు ఎంపిడిఓ పోస్టులు భర్తీ డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా చేపట్టేవారని.. దీన్ని నూతన జీఓ ప్రకారం రద్దు చేశారని స్పష్టం చేశారు. ఇక నుండి ఎంపిడిఓలు పదోన్నతుల ద్వారా మాత్రమే వస్తారని చెప్పారు.

ఎన్నో ఏళ్లుగా పంచాయతీ రాజ్‌శాఖ ఉద్యోగులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్న నూతన జీఓ 35ను విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు జీఓ విడుదల చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇంతటి చారిత్రిక నిర్ణయానికి కారకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌కు గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశి భూషణ్ కుమార్ ,గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, పంచాయతీ రాజ్ డైరెక్టర్ కృష్ణ తేజ మరియు పవన్ కళ్యాణ్ ఓఎస్డీ వెంకట కృష్ణలకు పంచాయతీ సంఘ నేతలు మరియు ఉద్యోగలు అభినందనలు తెలిపారు.

## పట్టణాలలో మళ్లీ పెరిగిన
# ఇంటి పన్నులు

- 320 కోట్ల రూ... పైగా భారం
- ఐదు సంవత్సరాలలో 100% పెంపు
- పన్ను పెంచబోమని మాట ఇచ్చి, తప్పిన కూటమి ప్రభుత్వం
- గుట్టు చప్పుడు కాకుండా పన్ను పెంపు
- ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానం చట్టం, జీవో రద్దు చేయాలి
- ఆస్తి పన్ను పెంపుపై రాష్ట్ర వ్యాప్త ఆందోళన
- ఆంధ్రప్రదేశ్ పట్టణ పౌర సమాఖ్య కన్వీనర్ సిహెచ్.బాబూరావు



**అమరావతి:** 2025-26 సంవత్సరాలకు సంబంధించి రాష్ట్రంలోని అన్ని నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీలలో ఆస్తి( ఇంటి) పన్నును గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వం పెంచింది. గత సంవత్సరంతో పోల్చితే 15%, 2020బి21 సంవత్సరంతో పోలిస్తే 30% ఇంటి పన్ను పెరిగింది. దీనివల్ల 320 కోట్ల రూపాయల భారం గృహ యజమానులపై పడుతుంది.

2020 వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి నాటి వైసిపి ప్రభుత్వం అద్దె విలువ ఆధారిత పన్ను విధానం స్థానంలో ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని ప్రవేశపెట్టింది. చట్ట సవరణ చేసింది, దానికనుగుణంగా జీవో 198 విడుదల చేసింది.

ప్రతి సంవత్సరం 15% పన్ను పెంచే విధంగా ఆదేశాలు ఇచ్చారు. 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం 15% పన్ను పెంచుతూ వచ్చారు. దానిపై పౌర సంఘాలు ఎన్నో ఆందోళనలు చేసినా గత ప్రభుత్వం లెక్క చేయలేదు.

ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, పన్నులు పెంచబోమని హామీ ఇచ్చారు. మేనిఫెస్టోలో పేర్కొన్నారు. 2024-25 సంవత్సరంలో కూడా పన్ను పెంపు కొనసాగింది. 2024 ఏప్రిల్ నుండే పన్నులు పెరిగినందున, ఆ సంవత్సరం తగ్గించలేకపోయామని కూటమి ప్రజాప్రతినిధులు ప్రకటించారు.

ఈ సంవత్సరం పన్నుల పెంపుదల ఉండదని ప్రజలందరూ భావించారు. కానీ 25 బి26 ఆర్థిక సంవత్సరానికి గుట్టు చప్పుడు కాకుండా పన్నులు పెంచడం శోచనీయం. ఆన్ లైన్ లో పన్ను పెంచుతూ డిమాండ్ రూపొందించారు. కూటమి ప్రభుత్వం మాట తప్పింది, ప్రజలకు నమ్మకద్రోహం చేసింది. ప్రజలు భారాలు మోయలేని స్థితిలో ఉన్నారని, భారాలు వేయబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే ప్రకటించారు. కానీ దానికి భిన్నంగా ఒకేసారి 320 కోట్ల రూపాయల భారం వేయటం గర్హనీయం.

2020-21 సంవత్సరంతో పోలిస్తే ఇప్పటికీ 100% పన్నులు పెరిగాయి. గతంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే పన్ను పెంపుదల ఉండేది. కానీ 5 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం పన్నులు పెంచడం దుర్మార్గం.

దానికి తోడు ప్రతి సంవత్సరం స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ విలువల కొరకు భూముల విలువలను ప్రభుత్వం పెంచుతున్నది. దీని ఆధారంగా ఇంటి పన్నులు నిరంతరం పెరుగుతూనే ఉంటాయి. ఈ పన్నుల పెంపు భారం గృహ యజమానులపైనే కాకుండా పరోక్షంగా అద్దెదారులపై కూడా పడుతుంది.

మరోవైపు కొత్తగా ఇళ్ళు, భవనాలు నిర్మించుకునేవారు, గదులు అదనంగా కట్టుకునే వారిపై పూర్తి ఆస్తి విలువ ఆధారంగా ఇంటి పన్ను వేస్తున్నారు. సవరిస్తున్నారు. దీంతో మరింత భారం పడుతున్నది.

ప్లాన్ ప్రకారం ఇళ్ల నిర్మాణాలు జరగలేదని, అదనపు కట్టడాలు నిర్మాణం జరిగాయని పేరు చెప్పి, BRSలో రెగ్యులరైజ్ అయిన వాటిని అక్రమ కట్టడాలుగా గుర్తించి ఇంకా అదనంగా 50% పన్ను వేస్తున్నారు. ఈ రూపంలో 100% నుండి 500% వరకు కొన్ని పట్టణాల్లో కొంత మందికి పన్నులు పెరిగాయి. అదానీ పోర్టులు,పరిశ్రమలు, ఇతర కార్పొరేట్ కంపెనీలకు పూర్తిగా ఆస్తి పన్ను ప్రభుత్వం రద్దు చేస్తున్నది. కొత్తగా పెట్టే పరిశ్రమలకు అనేక సంవత్సరాలపాటు పన్ను రాయితీలు ఇస్తున్నారు. ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి ప్రజలకు మాత్రం పన్నులు తగ్గించకపోగా, పెంచడం దుర్మార్గం.

దీనికి తోడు ఒక నెల ఆలస్యమైనా 24 శాతం వడ్డీ.. పెనాల్టీ రూపంలో వసూలు చేయటం అన్యాయం. 30 శాతం వరకు ఇంటి పన్ను పెంచి ఈ నెలాఖరు లోపల పన్ను చెల్లిస్తే ఐదు శాతం రాయితీ ఇస్తామని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వటం మోసపూరితము.

పన్ను పెంచిన విషయం మరుగుపరిచి ,ఐదు శాతం రాయితీ గురించి చెప్పటం వంచించటమే. తక్షణమే ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని పెంచిన పన్ను రద్దు చేయాలి. విలువ ఆధారిత ఇంటి పన్ను విధానం పూర్తిగా చట్టం 44/2020, జీవో 198 రద్దు చేయాలి. హామీ నిలబెట్టుకోవాలి. పలు పట్టణాల్లో గత నాలుగైదు ఏళ్లలో అడ్డగోలుగా పెంచిన పన్నులపై సమీక్ష చేయాలి. గతంలో జరిగిన తప్పులను సవరించాలి.

06

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 10, ఏప్రిల్ 2025

# జిల్లాలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

- ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలో స్మశానవాటికని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు చేపట్టాలి
- ధర్మవరం డివిజన్ నందు అర్హులందరికీ ఇంటి గృహ నిర్మాణాలకు అందజేయడానికి చర్యలు చేపట్టాలి
- ధర్మవరం నియోజకవర్గ నందు పలు చెరువులు అభివృద్ధి చేయడానికి ఎంత నిధులు అవసరమో నివేదికల సిద్ధం చేయాలి
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్

ధర్మవరం : మైనర్ ఇరిగేషన్ శాఖ ద్వారా ధర్మవరం నియోజకవర్గం నందు చెరువుల అభివృద్ధి చేయడానికి ఎంత మేరకు నిధులు అవసరమో నివేదికలు సిద్ధం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.

బుధవారం ధర్మవరం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం నుండి మైనర్ ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ నీటిపారుదల శాఖ, ఎన్టీఆర్ హౌసింగ్ నిర్మాణాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల జీవన ప్రమాణాల్ని మెరుగుపరిచే దిశగా ప్రతి శాఖ కూడా సక్రమంగావ్యవహరించాలని సూచించారు ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమన్వయంతో పనిచేస్తే అన్ని కార్యక్రమాలూ విజయవంతంగా అమలవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ముదిగుబ్బ మండలంలోని యోగి వేమన రిజర్వాయర్ ప్రాజెక్టును సుమారు 60 లక్షల రూపాయలతో పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 85 చెరువులలో అభివృద్ధి చేయ డానికి 96 పనులు ఆమోదించి ప్రభుత్వానికి 179.9 లక్షల రూపాయలు నిధులు అవసరమని నివేదికలు అందజేశారు.

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ట్రిబుల్ ఆర్ ద్వారా 21 చెరువుల అభివృద్ధి చేయడానికి 795 లక్షల రూపాయలు అవసరమని కేంద్ర ప్రభుత్వానికి నివేదికల సమర్పించడం జరిగిందని తెలిపారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ ద్వారా, పీఏబీఆర్ ద్వారా కాలువల ద్వారా 14 చెరువులు నీరు అందజేయుచున్నామని తెలిపారు.

నియోజకవర్గంలో తాడిమర్రి, ముదిగుబ్బ, ధర్మవరం అర్బన్ నందు తీవ్ర నీటి ఎద్దడి నివారణ కొరకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, రక్షిత నీటి పథకాలు సమగ్రంగా సమీక్షించారు. ధర్మవరం మున్సిపాలిటీ నందు ఉన్న స్మశాన వాటికి అభివృద్ధి



చేయడానికి హైదరాబాదులో ఉన్న మహాప్రస్థానం లాగా తీర్చిదిద్దడానికి అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలనేది ప్రభుత్వం యొక్క ఎజెండా అన్నారు.రాబోయే 5 సంవత్సరాల కాలంలో అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేయాలని ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

ఇది వరకే లబ్ధి పొందిన వారి పునాదులకు ఇంటి నిర్మాణం జరిగిన వారందరిని ఇంటిని నిర్మించడానికి సంబంధ శాఖ అధికారులతో కృషి చేయాలని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 15830 ఇల్లు నిర్మాణాలు నిర్మించడానికి ఆమోదం తెలిపి ఉన్నామని, నియోజకవర్గంలో అర్బన్ ప్రాంతాలలో 13 వేల ఇల్లు నిర్మాణాలు పనులు దశలవారుగా జరుగుతున్నాయని అధికారులు వివరించారు.

ఈ కార్యక్రమంలో మైనర్ ఇరిగేషన్ అధికారి విశ్వనాథరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ అధికారి మల్లికార్జునప్ప, హౌసింగ్ అధికారి శంకరయ్య, ఎస్ సి పి ఆర్ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ముతావల్లీలు, బడా నేతల చేతుల్లో ప్రైవేట్ హాస్పిటల్స్, ఫంక్షన్ హాల్స్, మెడికల్ కాలేజీలు

- ఆయుష్మాన్ భారత్ , విశ్వకర్మ యోజనను తెలంగాణలో అమలు చేయాలి
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



హైదరాబాద్: తెలంగాణ టైగర్ ఆలే నరేంద్ర వర్ధంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులర్పిస్తున్నాం. ప్రధాని నరేంద్ర మోదీ దేశం, ధర్మం, డెవలప్‌మెంట్ అంశాలతో పరిపాలన అందిస్తున్నారు. దేశంలో అత్యధిక కుటుంబాలు జీవిస్తున్నది ఎంఎస్ఎంఈ సెక్టార్ పై ఆధారపడే.. ఈ రంగమే జీడీపీలో ప్రధానపాత్ర పోషిస్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థకు మెన్నుముక లాంటిది ఎంఎస్ఎంఈ సెక్టార్.

ఎంఎస్ఎంఈ రంగంలో భాగంగా ఎలాంటి పూచీకత్తు లేకుండా ముద్ర లోన్లను ప్రవేశపెట్టారు. దేశంలో మోదీ ప్రభుత్వంలో 52 కోట్ల మంది చిన్న పారిశ్రామికవేత్తలకు రూ. 32 లక్షల కోట్లు సెబీ బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు చేయడంతో కోట్లాది మంది ఉపాధి పొందడంతో పాటు మరికొంత మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదిగారు.

ఈ రుణాల్లో 55% మేర ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు లబ్ధి చేకూరింది. కాంగ్రెస్ పార్టీ 71 సంవత్సరాల పాలనలో ముస్లింలను ఓటు బ్యాంకుగానే చూసింది. మోదీ మాత్రం శక్తీకరణ చేస్తున్నారు. ముద్ర లోన్ల ద్వారా 22-31% మైనారిటీ వర్గాలు లబ్ధి పొందాయి. బీజేపీ అంటే సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్.

కుల, మతాలకు అతీతంగా భారతీయులే ప్రథమంగా భావించేలా పాలన సాగుతోంది. ముద్రలోన్ల ద్వారా మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్నారు. ఉదాహరణకు బుట్టలు అల్లడం, గన్నీ బ్యాగ్స్ తయారీ, ఇంటివద్దే వంటకాలు తయారీ, పండ్ల, కూరగాయల దుకాణాలు, ఎంబ్రాయిడరీ, బ్యూటీ పార్లర్లు మొదలైన రంగాల్లో ఎదుగుతున్నారు.

విశ్వకర్మ యోజనతో దేశవ్యాప్తంగా 18 సంప్రదాయ వృత్తుల వారిని ప్రోత్సహిస్తున్నారు. వారికి 15 రోజుల శిక్షణ, రూ. 15,000 విలువైన టూల్ కిట్, రూ. 1 లక్ష వరకు రుణ సబ్సిడీ లభిస్తోంది.

తెలంగాణలో 4 లక్షల మంది ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటివరకు 40 వేల మందికి శిక్షణ, టూల్ కిట్, రుణ సబ్సిడీ లభించింది. అయితే రెండున్నర లక్షల దరఖాస్తులపై వెరిఫికేషన్ చేపట్టకుండా, ఈ పథకం అమలు అడ్డుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం సైంధవుడిలా ప్రవర్తిస్తోంది.

కేంద్రం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ స్కీమ్, విశ్వకర్మ యోజనను తెలంగాణలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. వక్ఫ్ సవరణ చట్టంతో ముస్లిం సామాజిక వర్గాల్లో విశ్వాసాన్ని పెంచారు.

వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లిం వర్గాల్లో విశ్వాసాన్ని పెంపొందించారు. ప్రతిపక్షాలు పార్లమెంటులో విఘాతం కలిగించేందుకు యత్నించినా, పస్మందా వర్గాలు, ముస్లిం మహిళలు మోదీకి మద్దతు పలికి నీరాజనం పలికారు.

దేశంలో 9, 40,000 వేల ఎకరాల వక్ఫ్ భూమిలో 75% కబ్జా అయ్యాయి. హైదరాబాదులో ప్రైవేట్ హాస్పిటల్స్, ఫంక్షన్ హాల్స్, మెడికల్ కాలేజీలు వక్ఫ్ బోర్డు యాజమాన్యాలు, మెంబర్లు, ముతావల్లీలు, బడా నేతలు చేతుల్లో ఉన్నాయి.

వక్ఫ్ బోర్డులో అధికంగా బడా నేతలు, వ్యాపారులు, కాంగ్రెస్ నాయకులు భూములు కబ్జా చేసినట్లు ఆరోపణలున్నాయి. ప్రపంచంలో వక్ఫ్ ఆస్తులు అత్యధికంగా భారతదేశంలోనే ఉన్నాయి. కానీ ఏటా రావాల్సిన కనీస రూ. 12,000 కోట్ల ఆదాయానికి బదులుగా కేవలం రూ. 163 కోట్లు మాత్రమే వస్తున్నాయి. అంటే దాదాపు 11 వేల కోట్లు వక్ఫ్ ఆస్తులను సిండికేట్‌గా దండుకున్నది బోర్డు మెంబర్లు, బడా నేతలే.

ప్రపంచంలో వక్ఫ్‌కు అత్యంత ఆస్తులు ఉన్నది భారత దేశంలోనే. సౌదీ అరేబియా, టర్కీ, ఇరాక్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఇండోనేషియా లాంటి పెద్ద ముస్లిం దేశాల్లో కూడా భారతదేశంలో ఉన్నంత వక్ఫ్ ఆస్తులు ఎక్కడా లేవు. 2005 అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ సచార్ కమిటీ ముస్లింల ఆర్థిక, సామజిక, విద్య ఎదుగుదల విషయంలో అధ్యాయానికి ఏర్పాటు చేసిన కమిటీ. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం భారత దేశం మొత్తం లో కోర్టులకు పర్యవేక్షణకు అవకాశం లేని ఏకైక చట్టంగా వక్ఫ్ బోర్డును చేసింది. అందుకే, నరేంద్ర మోదీ ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకొచ్చింది.

దీనివల్ల తమిళ నాడు లోని ఒక గ్రామం ( తిరుచునాతీరు ) మొత్తం వాక్ఫ్ ఆస్తి అని ప్రకటించారు. సూరత్ లోని మునిసిపల్ కార్పొరేషన్ బిల్డింగ్ , ఆవరణ మొత్తం తమదేనని వక్ఫ్ ప్రకటించింది. సూరత్ లోని శివ శక్తి సొసైటీలో రెండు ప్లాట్లు వక్ఫ్ వేనని ప్రకటించారు. తిరుచానూరులో 600 ఎకరాలు, బెంగళూరులో 600 ఎకరాలు, విజయపురి జిల్లా కర్ణాటకలో 1500 ఎకరాలు, కర్ణాటక దత్తపీట్ మందిర్ , కర్నాటక ఒక ఆలయానికి చెందిన 600 ఎకరాలు , కేరళ లోని క్రిస్టియన్ మిషనరీస్ ఆస్తులు.. ఇలా 2013 లో 9.4 లక్షల ఎకరాలు ఉన్న వక్ఫ్ ఆస్తులను వివిధ రాష్ట్రా లలో 36 లక్షల ఎకరాలు ప్రభుత్వ, ప్రైవేట్ భూమి వక్ఫ్ ఆస్తులు అని ప్రకటించి ఒక మహా లిటిగేషన్ అవతారమెత్తింది.

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం. వక్ఫ్ బోర్డు పేరిట బడా నేతలు, మతావల్లీలు ఆస్తులను కబ్జా చేశారో.. వారిపైన చట్టపరంగా చర్యలు తీసుకుంటుంది.

## మహిళలను వ్యాపారవేత్తలుగా చేసేందుకు

# బ్యాంకుల సహకారం అవశ్యం

- మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్

తాడేపల్లి, మహానాడు:

రాష్ట్రంలోని మెప్మా పరిధిలో పట్టణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల సమగ్ర సమాచారాన్ని ఎస్‌హెచ్‌జీ ప్రొఫైలింగ్ యాప్ ద్వారా 99% అంటే 2,74,078 గ్రూప్ లు 28,74,000 సభ్యులు డేటా బేస్ సిద్ధం చేసినట్టు మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్ తేజ్ భరత్ తెలిపారు. భరత్ ఆధ్వర్యంలో మెప్మా ప్రధాన కార్యాలయంలో బ్యాంకు ప్రతినిధులతో అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తేజ్ భరత్ మాట్లాడారు. ఈ డేటాను బ్యాంకులకు అనుసంధానించి రుణం మంజూరు సమయంలో నిశిత పరిశీలనకు దోహద పడుతుందన్నారు. ఇందుకోసం మెప్మా లోన్ చార్జి క్రియేషన్ మాడ్యుల్ (ఎంఎల్‌సీసీ) రూపొందించినట్టు తెలిపారు.

ఈ అనుసంధాన ప్రక్రియతో ఆయా గ్రూపులోని సభ్యుల వివరాలు, వారి ఆధార్ నంబర్ పై ఉన్న ఇతర రుణాల వెరిఫికేషన్ సులభతరం అవుతుందని, ఎంఎల్‌సీసీ యాప్ ద్వారా మాత్రమే బ్యాంకు రుణాలు మంజూరు చేయవచ్చన్నారు. ఇదిలావుండగా, మెప్మా చేపట్టిన రాపిడో, ఈ బైక్, ఈ ఆటో లును ఎస్‌హెచ్‌జీ సభ్యులుకు మంజూరు చేయటంలో సహకరించిన బ్యాంకు అధికారులకు అభినందనలు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకం ద్వారా 4,800 మందికి



వర్తింపచేయాలని లక్ష్యంగా నిర్ణయించిన దృష్ట్యా బ్యాంకు అధికారులును సంపూర్ణ సహకారం అందించాలని మెప్మా మిషన్ డైరెక్టర్ బ్యాంకు ప్రతినిధులను కోరారు.

రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాలలో 30,000 మంది మహిళా పారిశ్రామిక వేత్తలుగా అభివృద్ధి చేయాలి. అందులో అంతకుముందు నుంచే వ్యాపారం చేస్తున్న 10 వేల మంది మహిళలకు మరింత శిక్షణ ఇప్పించి అత్యుత్తమ వ్యాపారవేత్తలుగా, 20 వేల మంది మహిళలను కొత్త వ్యాపార వేత్తలుగా అభివృద్ధి చేయాలని మెప్మా మిషన్ డైరెక్టర్ బ్యాంకు ప్రతినిధులను కోరారు.



# రామగిరి ఎస్సై సుధాకర్ దౌర్జన్యాలకు అంతే లేదు

- మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఫైర్

అనంతపురం, మహానాడు: రామగిరి ఎస్సై సుధాకర్ దౌర్జన్యాలకు అంతు లేకుండా పోతోందని, ఆయన ఖాకీ చొక్కా తొడిగిన టీడీపీ కార్యకర్తలా పని చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఫైర్ అయ్యారు. పరిటాల సునీత అండతో చట్టాలను లెక్క చేయని ఎస్ఐ, ఎంపీపీ ఎన్నికల్లో టీడీపీని గెలిపించడానికి తాపత్రయ పడ్డారని, ఎస్పీ ఆదేశాలను బేఖాతరు చేసి పరిధి దాటి మరీ ప్రవర్తించారని ఆరోపించారు. అనంతపురం వైయస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

రామగిరి మండలంలోని శాంతిభద్రతలను పరిటాల సునీత కుటుంబానికి తాకట్టు పెట్టిన ఎస్సై సుధాకర్‌కు మాజీ సీఎం వైయస్ జగన్ ను విమర్శించే స్థాయి ఎక్కడిది? అతని వైఫల్యం వల్లనే లింగమయ్య హత్య జరిగింది. ఈ మొత్తం ఎపిసోడ్‌లో ఎస్సై సుధాకర్ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. కేవలం ఎస్సై సుధాకర్ వైఫల్యం కారణంగా అనంతపురం జిల్లాలో మరోసారి ఫ్యాక్షన్‌విస్తరించబోతోందని గత పదిహేను రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం జరుగుతోంది. ఖాకీ చొక్కాను పరిటాల సునీత కుటుంబానికి తాకట్టు పెట్టి, ఆరోపణలు వచ్చినప్పుడు మాత్రం సుధాకర్ తన కులాన్ని ఉపయోగించుకునే ప్రయత్నం చేశాడు.

ఎస్సై సుధాకర్ వ్యవహారశైలి మొదటి నుంచి వివాదాస్పదంగానే ఉంది. వైయస్సార్సీపీ ప్రజా ప్రతినిధులను నేలపై కూర్చోబెట్టడం, దళితులను కించపరుస్తూ స్టేషన్ చుట్టూ తిప్పుకోవడం ఆయన చేయడం తప్పు కాదా? కొందరు అగ్రవర్ణాల దాడిలో తలారి రాజు అనే వ్యక్తి చనిపోతే నిద్రలో గుండెపోటుతో చనిపోయాడని ఎస్సై సుధాకర్ మేనేజ్ చేసి రాజు భార్యతో సంతకం తీసుకున్నాడు. హత్యను సాధారణ మరణంగా చిత్రీకరించాడు. ఖాకీ చొక్కాకు ఉన్న పవిత్రతను, బాధ్యతలను పక్కనపెట్టి టీడీపీ నేతల దౌర్జన్యాలకు, ఆ ప్రాంతంలో ఉన్న నేరగాళ్లకి వంతపాడి లింగమయ్యకు ఎస్సై సుధాకర్ కారకుడయ్యారని ఆయన ఆరోపించారు.

## కేంద్రం సహకారంతో 'అమరావతి'ని

# అద్భుతంగా తీర్చిదిద్దాలి

- ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

అమరావతి, మహానాడు:

కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ అమరావతి రాజధానికి మొదటి నుంచి సహకారం అందిస్తోంది. రూ.2500 కోట్లు కేంద్రం అమరావతిలో మౌలిక వసతుల కల్పనకు కేటాయించిందని ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి



ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఇంకా, ఆమె ఏమన్నారంటే.. అవుటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి 20వేల కోట్లు కేంద్రం మంజూరు చేసింది. 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో డబుల్ ఇంజన్ సర్కార్ కు ప్రజలు పట్టం కట్టారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమిని ప్రజలు ఆశీర్వదించారు. అమరావతి నిర్మాణానికి, అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని మోడీ చెప్పారు. వరల్డ్ బ్యాంకు ద్వారా 15వేల కోట్లు, హడ్కో కింద 11వేల కోట్లు ఏపీకి అందించడానికి నిర్ణయం చేశారు.

హడ్కో కింద 11వేల కోట్ల రూపాయలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నారు. 15వేల కోట్లు ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్ మెంట్ బ్యాంకు కలిపి 13వేల 600కోట్లు ఇస్తుండగా, కేంద్ర ప్రభుత్వం తన వాటాగా 1400 కోట్లు అందిస్తుంది.

ఈ 15వేల కోట్లు మొబలైజేషన్ లో 25శాతం గ్రాంట్ కింద ఇస్తామని కేంద్రం చెప్పిన విధంగా ఇటీవల 4వేల 285 కోట్లు కేంద్రం అందించింది. కేంద్రం నుంచి వచ్చే సహకారాన్ని అందిపుచ్చుకుంటూ అమరావతిని అద్భుతంగా అభివృద్ధి చేయాలని కోరుతున్నాను.

# నేడు విశాఖకు లోకేష్

- సాక్షిపై వేసిన పరువునష్టం కేసులో కోర్టుకు హాజరుకానున్న మంత్రి
- విశాఖ 12వ అడిషనల్ జిల్లా కోర్టులో క్రాస్ ఎగ్జామినేషన్

విశాఖపట్నం, మహానాడు: సాక్షిలో తనపై రాసిన ఉద్దేశపూర్వక తప్పుడు కథనంపై నారా లోకేష్ న్యాయపోరాటం కొనసాగుతోంది. గురువారం ఉదయం 10 గంటలకు విశాఖపట్నం 12వ అడిషనల్ జిల్లా కోర్టులో జరగనున్న క్రాస్ ఎగ్జామినేషన్‌కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరవుతున్నారు. ఇప్పటికే ఓసారి క్రాస్



ఎగ్జామినేషన్ జరిగింది. ఈ దఫా క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తి కానుండడంతో కేసు కీలక దశకు చేరనుంది. మంత్రి లోకేష్ తరపున సీనియర్ న్యాయవాది దొద్దాల కోటేశ్వరరావు, న్యాయవాదులు హాజరవుతున్నారు.

### కేసు నేపథ్యం ఇదీ..

2019 అక్టోబర్ 22న 'చినబాబు చిరుతిండి.. 25 లక్షలండి' శీర్షికతో సాక్షి దినపత్రికలో ఓ కథనం ప్రచురించారు. ఈ కథనం పూర్తిగా అవాస్తవాలతో కూడినదని, ఉద్దేశపూర్వకంగా తన ప్రతిష్ఠను మంటకలపాలనే ఉద్దేశంతో దీనిని ప్రచురించారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సాక్షి పత్రికకు రిజిస్టర్ నోటీసు పంపించారు. వారు ఎటువంటి వివరణ ఇవ్వకపోవడం, నోటీసులకు స్పందించకపోవడంతో నారా లోకేశ్ తన న్యాయవాదులతో పరువునష్టం దావా వేశారు. ఆ కథనంలో పేర్కొన్న రోజులలో తాను విశాఖలోనే లేనని కోర్టుకు తెలిపారు. ప్రభుత్వ ఆహ్వానం మీద వచ్చే అతిథులకు చేసిన మర్యాదల ఖర్చును తనకు అంటగడుతూ తన ప్రతిష్ఠని మసకబార్చేందుకు చేసిన కుట్ర అని, దీనిపై విచారించి న్యాయం చేయాలని కోర్టుని కోరారు.



## మహిళా చైతన్యంతోనే

# కుటుంబ వికాసం

- ఎమ్మెల్యే వెంకట క్రిష్ణారెడ్డి

కావలి, మహానాడు: కుటుంబంలోని మహిళలు చైతన్యవంతులైనప్పుడే కుటుంబాలు ఆర్థికంగా వికసిస్తాయని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని, కుటుంబాన్ని ఉన్నత స్థానంలో నిలబెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారని తెలిపారు.

కుట్టు మిషన్ ద్వారా ఇంట్లోనే ఉంటూ ఉపాధి పొందవచ్చని, నెలకు రూ.15 వేలు పైన సంపాదించుకోవచ్చని అన్నారు. కావలి వస్త్ర వ్యాపారానికి ప్రసిద్ధి అని, ఉపాధి నిత్యం లభిస్తూ ఉంటుందని తెలిపారు. బట్టలు కుట్టడం అనేది ఒక కళ అని, దానిని చిన్న చూపు చూడవద్దని తెలిపారు. మూడు నెలలు శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం కుట్టు మిషన్లు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఈడీ నిర్మలా దేవి, కో-ఆర్డినేటర్ ఎన్.పద్మ, ఎంఈవో గోవిందయ్య, టీడీపీ కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం, టీడీపీ నాయకులు నాయుడు రాంప్రసాద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.




పెనుకొండ క్యాంపు కార్యాలయంలో స్పెషల్ గ్రీవెన్స్ డే నిర్వహించిన మంత్రి సవిత

# బొంకుల సాక్షి భరతం పట్టండి!

- టీడీపీ క్యాడర్‌ను కించపరిచేలా కథనాలు
- సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా రాతలు
- తప్పుడు పత్రికంటూ డీజీపీకి టీడీపీ నేతల ఫిర్యాదు

అమరావతి, మహానాడు: టీడీపీ, టీడీపీ క్యాడర్ మీద సాక్షిలో అసత్య కథనాలు వస్తున్నాయని డీజీపీ కార్యాలయంలో మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు, మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్, చిట్టిబాబు లు బుధవారం ఫిర్యాదు చేశారు. జగతి పబ్లికేషన్ ఎడిటర్స్ అండ్ డైరెక్టర్లపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకు ఫిర్యాదు చేశారు. సాక్షి పత్రికలో వచ్చిన అసత్య కథనాలను చూపిస్తూ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అవినీతి అక్రమార్జన సొమ్ముతో పుట్టిన సాక్షి అప్పటి నుండి నేటి వరకు అబద్ధపు రాతలతో అసత్యాలతో సమాజంలో విషాన్ని నింపడమే పనిగా పెట్టుకుంది.. నాడు బాబాయిని గొడ్డలివేటుకు బలి చేసి సాక్షిలో నారాసుర రక్త చరిత్ర అంటూ అసత్యాలు రాసింది. 11 సీట్లకు పరిమితం చేసి ప్రజా జీవితానికి పనికిరారని ప్రతి పక్ష హోదా కూడా ఇవ్వకుండా





వైసీపీ నేతలను, జగన్‌ను జనం ఇంట్లో కూర్చో బెట్టినా వారికి సిగ్గు రావడంలేదని వారన్నారు.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం పశువేముల గ్రామానికి చెందిన వ్యక్తి హరిశ్చంద్ర తెలంగాణాలో ఉంటూ.. పింఛన్ కోసమని తన ఊరికి వస్తే.. టీడీపీ గూండాలు కిడ్నాప్ చేసి దారుణంగా హత మార్చాంటూ సాక్షిలో అసత్య వార్తలు రాశారు. అసలు నిజం ఏమిటంటే.. తన అల్లుడికి తనకు మధ్య ఉన్న భూ వివాదాల కారణంగా హత్య జరిగింది. ఈ వాస్తవాన్ని పక్కన పెట్టి టీడీపీపై బురద చల్లడమే పనిగా సాక్షిలో విషం చిమ్ముతూ వార్తలు రాస్తున్నారని టీడీపీ నేతలు ఆ పత్రికపై దుమ్మెత్తిపోశారు. అదే రోజు సాక్షి తెలంగాణ ఎడిషన్ లోనే మామా అల్లుళ్ల మధ్య భూ పంచాయతీలో హరిశ్చంద్రను హతమార్చారని రాశారు. ఇటువంటి తప్పుడు కథనాలతో టీడీపీ, టీడీపీ నేతలను కించపరిచేలా కథనాలు రాయడమే కాకుండా.. సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా వారి రాతలు ఉన్నాయని ఆరోపించారు. ఇటువంటి అబద్ధాల పత్రిక, సాక్షి మీడియపై పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజా స్వామ్యానికి ముప్పు వాటిల్లుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 10, ఏప్రిల్ 2025 ||

## టీడీపీ ప్రజా దర్బార్‌కు విశేష స్పందన

- పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్



**కాకినాడ, మహానాడు:** ఇక్కడి జిల్లా టీడీపీ కార్యాలయంలో తొలిసారిగా బుధవారం నిర్వహించిన ప్రజా దర్బార్ వినతుల స్వీకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. కార్యాలయంలో ముందు కార్యకర్తలు కాకినాడ రూరల్, పిఠాపురం నియోజవరాలకు చెందిన నాయకులు టీడీపీ అధినాయకత్వం తీరుపై అసహనం వ్యక్తం చేశారు. తమ సమస్యలకు పరిష్కారం చూపించాలంటూ పట్టు పట్టడంతో పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ వారిని సముదాయించి ఇకనుండి ప్రతీ బుధవారం జిల్లాలో ఉన్న ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో దర్బార్ ను నిర్వహించి అక్కడ కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దాంతో వారు శాంతించారు.

ముఖ్య అతిథి రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ కుమార్ మాట్లాడుతూ కార్యకర్తల్లో అసహనం ఉందని తెలిసి ఈ ప్రజా దర్బార్ కార్యక్రమం చేపట్టమన్నారు. ప్రతీ బుధవారం నిర్వహించే ప్రజా దర్బార్ కార్యక్రమాలకు తాను హాజరయ్యేలా ప్రయత్నిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, ఎమ్మెల్యే నిమ్మకాయ చినరాజప్పలు ప్రసంగించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ), టీడీపీ నేతలు చిక్కాల రామచంద్రరావు, పిల్లి అనంతలక్ష్మి, ఎస్వీఎస్ఎన్ వర్మ, పిల్లి సత్యనారాయణ మూర్తి, ఎండి జహీరుద్దీన్ జిలానీ, ఎం.డి సయ్యద్, వాసిరెడ్డి ఏసుదాసు, నురుకుర్తి వెంకటేశ్వర్లు, పెంకే శ్రీనివాస్ బాబా, చప్పిడి వెంకటేశ్వరరావు, బోళ్ళ కృష్ణ మోహన్, రామదేవు సీతయ్య దొర, వేటుకూరి నాగమణి, మల్లిపూడి వీరు, ఆళ్ల బాలకృష్ణ, గుత్తుల వెంకటరమణ, కొల్లాబత్తుల అప్పారావు, తోట నవీన్, సబ్బతి ఫణీశ్వరరావు, ఉండవెల్లి వీర్రాజు, తదితర నాయకులు, కార్యకర్తలు సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి ముందు టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.




## సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

- ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి, మహానాడు:** రఘురామ్ నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ప్రజాదర్బార్ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని, ప్రజలను అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అర్జీదారులను సమస్యల అడిగి తెలుసుకుని, పరిష్కరించనున్నట్టు హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులు ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

## తెలంగాణ మాజీ గవర్నర్ తమిళసై తండ్రి మృతికి సీఎం రేవంత్ సంతాపం

**హైదరాబాద్, మహానాడు:** తెలంగాణ మాజీ గవర్నర్ తమిళసై సౌందరరాజన్ తండ్రి తమిళనాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గొప్ప సాహితీవేత్త కుమారి అనంతన్ (హరికృష్ణన్ నాడార్ అనంతకృష్ణన్) మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మహాత్ముడి సిద్ధాంతాలను పునికిపుచ్చుకున్న దేశ భక్తుడు, తమిళ భాషా ప్రేమికుడు, అనంతన్ ని కోల్పోవడం ఎంతో బాధాకరం అని పేర్కొన్నారు.

కుమారి అనంతన్ నాలుగుసార్లు శాసన సభకు, ఒకసారి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నో సేవలు అందించారని గుర్తుచేశారు. తండ్రిని కోల్పోయి దుఃఖంలో ఉన్న తమిళ సై కి, వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. అనంతన్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.



## సమస్యల పరిష్కారమే ప్రజా వేదిక లక్ష్యం

- ఎమ్మెల్యే అరవింద బాబు

**నరసరావుపేట, మహానాడు:** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా వేదిక నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ వినతులపై తక్షణం స్పందిస్తూ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు, కాలువల నిర్మాణం వంటి కనీస వసతులపై అధికంగా విజ్ఞప్తులు వస్తున్నాయని, గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో కనీస వసతులను కల్పించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్య స్థాపనకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

## పబ్లిక్ గ్రీవెన్స్‌సెల్‌కు విశేష స్పందన

- ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు

వేమూరు, మహానాడు: తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు, ప్రతి బుధవారం నియోజకవర్గ కేంద్రాల్లో పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి వారి సమస్యలు



పరిష్కరిస్తున్నామని, ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు తెలిపారు. వేమూరు నియోజకవర్గం వేమూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు. వెంటనే ఆ సమస్య పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- గన్ని వీరాంజనేయులు


**భూసరాజుపల్లి, మహానాడు:** పోలవరం నియోజకవర్గం బుట్టాయిగూడెం మండలం భూసరాజుపల్లి గ్రామం లో నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ సమావేశం బుధవారం జరిగింది. పార్టీ ఇన్‌ఛార్జి, ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాస్ తో కలిసి ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కార్యకర్తల



నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. అనంతరం పార్టీ సభ్యత కార్డులను ఆయా గ్రామ నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా గన్ని మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. అవే సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తా అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జగన్ క్షమాపణ చెప్పేవరకు పోలీస్ వ్యవస్థ పోరాడాలి

- మాజీమంత్రి ప్రత్తిపాటి పిలుపు



**చిలకలూరిపేట, మహానాడు:** చనిపోయిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించే పేరుతో జగన్ ఆడిన నాటకం, పోలీస్ వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు ఆయనలోని ఆధిపత్య భావజాలానికి, అహంకారానికి నిదర్శనాలనే చెప్పాలి. కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన వ్యక్తి, కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పి, స్థానిక నాయకుల సమస్యలు విని వారిలో భరోసా నింపాలి. కానీ రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి మండలం పాపిరెడ్డి పల్లెలో జగన్ చేసిన వీరంగం యాక్షన్ సినిమా క్లైమాక్స్‌ను తలదన్నిందనే చెప్పాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. పేరుకే పరామర్శ తప్ప జగన్ ప్రదర్శించినవన్నీ ఫ్యాక్షనిస్ట్ పోకడలే. పోలీసుల బట్టలు ఊడదీయి స్తానన్న జగన్ వ్యాఖ్యలు, ప్రజాస్వామ్యంలో ప్రజల రక్షణబాధ్యతల్లో తలమునకలైన పోలీస్ వ్యవస్థకే మాయని మచ్చగా నిలిచాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

మహిళా పోలీస్ అధికారులు ఆ జిల్లాలో విధి నిర్వహణలో ఉన్నారని తెలిసీ జగన్ అలా వ్యాఖ్యానించడం సిగ్గుచేటు. పోలీసులు సరిగా పనిచేయకపోతే జగన్ రాప్తాడులో స్వేచ్ఛగా పర్యటించి, యథేచ్ఛగా నోరు పారేసుకోగలిగేవాడా? తన పర్యటనలో భాగంగా హెలిప్యాడ్ వద్ద, పాపిరెడ్డి పల్లె చుట్టూ రక్షణగా నిలిచిన వందల మంది పోలీసులు జగన్ కు కనిపించలేదా? పోలీస్ వ్యవస్థ జగన్ తీరుని ఏమాత్రం ఉపేక్షించకూడదు. తమపై చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా జగన్ క్షమాపణ చెప్పేవరకు రాష్ట్ర పోలీస్ వ్యవస్థ పోరాడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## కులదురహంకారి రేవంత్‌ను బీసీ నేతలు సమర్థిస్తారా?

- ఫినాయిల్‌తో కడగాల్సివస్తే రేవంత్ నోటిని కడగాలి
- బీసీ బిల్లు ఇపుడు ఎక్కడ ఉందో చెప్పాలి
- వైఎస్ చనిపోయాక డీఎస్‌ను ఎందుకు సీఎం చేయలేదు?
- బీఆర్ఎస్ నేత గట్టు రాంచందర్ రావు




**హైదరాబాద్:** ఎమ్మెల్సీ కవిత ఆద్వర్యం లో నిన్న జ్యోతిరావు పూలే విగ్రహ సాధన దీక్ష విజయవంతంగా జరిగింది. దీక్ష జయప్రదం తో కాంగ్రెస్ లోని రేవంత్ బ్యాచ్ కు కళ్ళు కుట్టాయి. ఎమ్మెల్సీ కవిత పై ఇష్టమొచ్చినట్టు ఆరోపణలు చేయించారు .వాటిని ఖండిస్తున్నాం.

జ్యోతి రావు పూలే అందరికీ ఆదర్శం .గురువు లాంటి వారు. జ్యోతి రావు పూలే అంటే ఇష్టం లేని వారే ఆయన విగ్రహ ఏర్పాటును వ్యతిరేకిస్తారు. ఇందిరా పార్కు దీక్షా స్థలాన్ని కొందరు ఫినాయిల్ తో కడిగారు. ఇది జ్యోతి రావు పూలే ను అవమానపరచడమే. కాంగ్రెస్ పార్టీ జ్యోతి రావు పూలే కు క్షమాపణ చెప్పాలి.

ఫినాయిల్ తో కడగాల్సివస్తే రేవంత్ నోటిని కడగాలి .కాంగ్రెస్ ను కడగాలి. చామల కిరణ్ కుమార్ రెడ్డి గతం లో కాంగ్రెస్ నుంచి సస్పెండ్ అయ్యారు. ఆయన కూడా మాట్లాడుతున్నాడు. కొందరు బీసీ నేతలు రేవంత్ అడుగులకు మడుగులు ఒత్తుతున్నారు. బీసీ సంఘం నేత శ్రీనివాస్ గౌడ్ బలహీన వర్గాలకు వ్యతిరేకి అయిన రేవంత్ వంత పాడుతున్నారు. కులదురహంకారి రేవంత్ ను బీసీ నేతలు సమర్థిస్తారా ?

కవిత ఉనికి కోసం దీక్షలు చేయాల్సిన అవసరం లేదు.అధికారం లో ఉన్న వారే ఉనికి కోసం పాకులాడుతారు. ఈ నెల 11 న పూలే జయంతి కల్లా అసెంబ్లీ లో విగ్రహ ఏర్పాటు కు కాంగ్రెస్ నేతలు కృషి చేయాలి. రేవంత్ సెక్యూరిటీ లేకుండా గ్రామాలకు వెళితే గోచీ ఊడగొడతారు.

ఇంతకాలం కవిత కు పూలే గుర్తు రాలేదా అంటున్నారు. మరి కాంగ్రెస్ కు ఎందుకు గుర్తుకు రాలేదు ? రేవంత్ బీసీ లకోసం ఢిల్లీ లో దొంగ దీక్ష చేశారు. అసలు బీసీ బిల్లు ఇపుడు ఎక్కడ ఉందో చెప్పాలి. మోడీతో రేవంత్ కుమ్మక్కై ఢిల్లీలో బీసీ కార్యక్రమం పెట్టారు. చేతనైతే కాంగ్రెస్ నేతలు పూలే విగ్రహ ఏర్పాటు కోసం పోరాడాలి తప్ప పిచ్చి విమర్శలు చేయకూడదు. జ్యోతి రావు పూలే విగ్రహ ఏర్పాటు కోసం కవిత పోరాటం కొనసాగుతుంది. బీసీ రిజర్వేషన్ల కోసం రేవంత్ రెడ్డి అఖిల పక్షాన్ని ఎందుకు తీసుకెళ్లలేదు ?

ఓటుకు నోటు దొంగ రేవంత్ కు బీసీ సంఘాల పేరిట కొందరు మద్దతు ఇవ్వడమేమిటి ? కేసీఆర్ బీసీలకు చేసినంత మరెవ్వరూ చేయలేదు. గురుకులాలు పెట్టింది ఎవరు కేసీఆర్ కాదా ? బీసీ లకు కేసీఆర్ చేసింది క్షేమం ..కాంగ్రెస్ చేసింది ద్రోహం.

బీసీ లకు గౌరవం పెంచింది కేసీఆర్. కొందరు తోడేళ్ళ గుంపు లాగా బీసీ ఉద్యమాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. అసెంబ్లీ లో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టించిన ఘనత కేసీఆర్ ది. పూలే విగ్రహాన్ని కూడా కవిత సాధిస్తారు.

### కవితపై విమర్శలు చేస్తే కబడ్ధార్.

ఎంపీ కిరణ్ రాహుల్ సంతకాన్ని ఫోర్జరీ చేశారు: బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కె .కిషోర్ గౌడ్ ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి గతం లో రాహుల్ గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేశారు. కిరణ్ కుమార్ రెడ్డి కి కవిత ను విమర్శించే అర్హత లేదు. బీసీ నాయకులను కాంగ్రెస్ ఎందుకు ముఖ్యమంత్రులను చేయలేదు?

వైఎస్ చనిపోయాక డీ ఎస్ ను ఎందుకు సీఎం చేయలేదు ? కాంగ్రెస్ పార్టీ కేంద్రం లో ఓబీసీ మంత్రిత్వ శాఖ ఎందుకు ఏర్పాటు చేయలేదు?ట్యాంక్ బండ్ పై జ్యోతి రావు పూలే విగ్రహ ఏర్పాటు కోసం కేసీఆర్ జీవో ఇచ్చారు. ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఎవరు వద్దన్నారు?

కవితపై అవాకులు చవాకులు పేలితే సహించేది లేదు

### రేవంత్ రెడ్డిది ప్రజా కంటక పాలన: సుమిత్ర తనోబా ...

కాంగ్రెస్ కార్యాలయం గాంధీ భవన్ ..తీరు మాత్రం గాడ్సే ది.

బీసీలకు బీసీలే నాయకత్వం వహించాలి అని కొందరు వింతగా మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ని ఓ విదేశీయురాలే స్థాపించారు అని కాంగ్రెస్ నేతలు గుర్తు పెట్టుకోవాలి. కవిత పై లిక్కర్ కేసు బీజేపీ రాజకీయ దురుద్దేశం తో పెట్టినదే. ఒక్క పైసా కూడా ఆ కేసులో కవిత దగ్గర దొరక లేదు

రేవంత్ రెడ్డిది ప్రజా పాలన కాదు .ప్రజా కంటక పాలన. రేవంత్ చేసేది గూండాగిరి ..హింస ను ప్రేరేపిస్తూ నిన్న గుజరాత్ లో నూలు వడుకుతున్నారు. కవితపై విమర్శలు మాని విగ్రహ ఏర్పాటుకు బీసీ సంఘాల నేతలు ప్రయత్నించాలి. ప్రెస్ మీట్‌లో ఆలకుంట హరి ,నరేష్ కూడా పాల్గొన్నారు.

## నటరాజన్ షాడో సీఎం.. రేవంత్ రెడ్డి డమ్మీ సీఎం..

- రేవంత్ రెడ్డి బీజేపీ కోవర్టు
- అంబేద్కర్ రాజ్యాంగం పోయి ఇందిర ఎమర్జెన్సీ రాజ్యాంగం
- ఇందిరమ్మ రాజ్యమంటే ఇంటింటికి కేసులా ?
- పింక్ బుక్‌లో అందరి పేర్లు రాసుకుంటున్నాం
- మాజీ ఎమ్మెల్యే ఏ.జీవన్ రెడ్డి

**హైదరాబాద్:** రాష్ట్రంలో రేవంత్ పాలన కొనసాగుతుందా ? నియంత పాలన కొనసాగుతుందా ? అంబేద్కర్ రాజ్యాంగం పోయి ఇందిర ఎమర్జెన్సీ రాజ్యాంగం వచ్చిందా ?.జై తెలంగాణ అంటే జైలు పాలు చేస్తున్నారు. నిజం చెబితే నిర్బంధాలా ?

రాష్ట్రం లో ప్రజాస్వామ్యం అరెస్టు అయింది. కేసీఆర్ ది జనహిత పాలన అయితే రేవంత్ ది నియంత పాలన. ఇందిరమ్మ రాజ్యమంటే ఇంటింటికి కేసులా ? రేవంత్ అరాచకాలను పింక్ బుక్ లో నమోదు చేసుకుంటున్నాం. మీనాక్షి నటరాజన్ షాడో సీఎం అయితే రేవంత్ రెడ్డి డమ్మీ సీఎం అయ్యారు. ఫ్లెక్సీలు కడితే కూడా కేసులు నమోదు చేస్తున్నారు. తెలంగాణ కు కేసీఆర్ సర్ నేమ్ గా మారితే రేవంత్ కేసుల తెలంగాణ గా మార్చారు హరీష్ రావు ,కే టీ ఆర్ ,పల్లా రాజేశ్వర్ రెడ్డి ,పాడి కౌశిక్ రెడ్డి ఇలా ఎవరిని కేసులు పెట్టకుండా వదిలిపెట్టారు. ఎంత మందిని జైల్లో పెడతారు ?బీ ఆర్ ఎస్ 65 లక్షల మంది సైన్యాన్ని జైల్లో పెడితే జైళ్లు సరిపోతాయా ?




రేవంత్ రెడ్డి బీజేపీ కోవర్టు గా మారారు అందుకే బీహార్ ఎన్నికల వసూలు కు రేవంత్ మీద నమ్మకం లేక హై కమాండ్ మీనాక్షి నటరాజన్ ను హైదరాబాద్ పంపింది. రాష్ట్రంలో ఢిల్లీ పాలన నడుస్తోంది. బీ ఆర్ ఎస్ నేతల పై కేసులకు టార్గెట్లు పెడుతున్నారు. కేసులు పెట్టని పోలీస్ అధికారులను వేధిస్తున్నారు

మళ్ళీ వచ్చేది బీ ఆర్ ఎస్ ప్రభుత్వమే. వంద సీట్లతో కేసీఆర్ యే మళ్ళీ సీఎం కాబోతున్నారు. మిమ్మల్ని వేధించిన వారిని ఎవ్వర్నీ వదిలిపెట్టం. పింక్ బుక్ లో అందరి పేర్లు రాసుకుంటున్నాం

కేసులు ఇలాగే ఉంటే ...ఏప్రిల్ 27 మా సభ తరవాత సీఎం ,మంత్రులు రోడ్లపై తిరిగే పరిస్థితి ఉండదు. నాపై కూడా 42 కేసులు నమోదు అయ్యాయి. తెలంగాణ లో రాహుల్ చేతిలో ఉన్న రాజ్యాంగం అమలు కావడం లేదు. కేసీఆర్ పాలనలో మూడు పువ్వులు ,ఆరు కాయలు గా అభివృద్ధి ఉంటే, రేవంత్ పాలన మూడు కేసులు ఆరు అరెస్టులు అన్నట్టు సాగుతోంది

హామీలు అమలు చేయడం లేదు కానీ కేసులు లెక్కలేనన్నీ పెడుతున్నారు. రేవంత్ కమాండ్ కంట్రోల్ సెంటర్ వదిలి సచివాలయం నుంచి పాలన సాగించండి మీనాక్షి నటరాజన్ ను సచివాలయం నుంచి పంపించేయండి. సోషల్ మీడియా ను రేవంత్ రెడ్డి దుర్వినియోగం చేసి ఇప్పుడు నీతులు చెబుతున్నారు ఇప్పటికైనా బీ ఆర్ ఎస్ పై వేధింపులు ఆపండి ..పాలన పై దృష్టి పెట్టి ప్రజల కిచ్చిన హామీల అమలు చేయండి.

## అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- బి.ఆర్.ఎస్ పార్టీకి రాజకీయం ఒక టాస్క్.
- ఇతర పార్టీలకు వ్యాపారం
- ఎల్లారెడ్డి నియోజకవర్గం నగరి (సదాశివ నగర్) మండలంలో బి.ఆర్.ఎస్ జరిగిన రజతోత్సవ సభ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



**కామారెడ్డి:** ఈ నెల 27న చలో వరంగల్ సభకు కామారెడ్డి జిల్లాలోని ప్రతి గ్రామం నుండి అందరూ వచ్చి సభను విజయవంతం చేయాలి.కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం పురోగమనం.రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ తిరోగమనం. కెసిఆర్ గత 10 ఏండ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం తలసరి ఆదాయం వృద్ధి రేటులో దేశంలోనే 1 వ స్థానంలో ఉంటే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలనలో ఇప్పుడు 11 వ స్థాయికి దిగజారింది.

జీ ఎస్ డి పి వృద్ధి రేటులో కెసిఆర్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం 3 స్థానంలో ఉంటే ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో 14 స్థానానికి పడిపోయింది. రాష్ట్రాన్ని నడిపించ లేని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కేసీఆర్ గత 10 ఏండ్లలో చేసిన అనేక అభివృద్ధి పనులను కేంద్ర ప్రభుత్వం,అనేక రాష్ట్రాలు అనుసరించాయి. కేసీఆర్ పాలనలో ఎకరం భూమి విలువ ఎంత ఉండే ? ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో ఎంత ఉంది ?.. ఇదే రాష్ట్ర అభివృద్ధికి నిదర్శనం

10 ఏళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపిన నాయకుడు కేసీఆర్.కాంగ్రెస్ పాలనలో మళ్ళీ ఆనాటి పాత రోజులు తిరిగి వస్తున్నాయి. కెసిఆర్ ప్రభుత్వ హయంలో రైతులకు నాట్ల అప్పుడు రైతు బందు వేస్తే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఓట్ల అప్పుడు మాత్రమే రైతు బంధు వేస్తున్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు,420 హామీలు 100 రోజుల్లో అమలు చేస్తాం అని 500 రోజులు దాటినా అమలు చేయలేదు.

రేవంత్ రెడ్డి రాష్ట్రంలో భూములు అమ్మడం లేదా దోచుకొని డబ్బులు సంపాదించుకునే పనిలో తప్ప రాష్ట్రానికి చేసిందేమీ లేదు. పార్టీ ఏర్పడి 24 వసంతాలు పూర్తి చేసి 25 సంవత్సరంలోకి అడుగుపెడుతున్నాం. సంవత్సర కాలం పాటు పార్టీ రాజతోత్సవాలు జరుపుకుంటాం. తెలిసినోడు తెలువనోడు,లేచినోడు లెవ్వనోడు ప్రతి ఒక్కడు కేసీఆర్ మీద బి.ఆర్.ఎస్ మీద పడి ఎడిచేటోళ్లు తయారయ్యారు.

తెలంగాణ రాష్ట్రాన్ని ధ్వంసం చేస్తున్న కాంగ్రెస్ నాయకులకు గూబ గుయ్యుమనేలా సమాధానం చెప్పడానికి పెట్టుకున్న సభ వరంగల్ సభ బి.ఆర్.ఎస్ పార్టీకి రాజకీయం ఒక టాస్క్..ఇతర పార్టీలకు వ్యాపారం. కేంద్ర ప్రభుత్వం కూడా మొన్నటి బడ్జెట్ లో తెలంగాణ ను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది.కేంద్రం పై కూడా మనం పోరాడాలి. మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్ ఇతర నియోజకవర్గ మరియు మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

08

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 10, ఏప్రిల్ 2025 ||

# ధైర్యాన్ని మించిన మెడిసిన్ లేదు

## క్యాన్సర్ పేషెంట్‌ను ఓదార్చిన హోం మంత్రి అనిత

**అమరావతి, మహానాడు:** ఎనిమిదేళ్లుగా క్యాన్సర్ తో పోరాడుతున్న లతశ్రీ ని స్వయంగా కలిశాను. నన్ను చూడగానే ఆమె కళ్లల్లో కనిపించిన ఆనందం జీవితంలో మర్చిపోలేనని ఎక్స్ వేదికగా హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. లతశ్రీ నన్ను కలవాలని కోరుకుంటున్నారని మీడియా మిత్రుల ద్వారా తెలుసుకొని ఇటీవల వీడియో కాల్‌లో కూడా మాట్లాడాను.

ఇప్పుడు స్వయంగా శ్రీకాకుళంలోని వారి నివాసానికి వెళ్లాను. లతశ్రీ తో పాటు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించాను. ధైర్యాన్ని మించిన మెడిసిన్ లేదని ఓదార్చాను. లతశ్రీ కి ప్రభుత్వం తరఫున వైద్యపరమైన సహాయ సహకరాలు అందిస్తాం. ఆమె పూర్తిగా కోలుకోవాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని అనిత పేర్కొన్నారు.





సత్తెనపల్లి రూరల్ మండలం కోమెరపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్, మరమ్మతులు చేసిన ప్రభుత్వ పశువైద్యశాలను బుధవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు.




మచిలీపట్నం జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇరవై సూత్రాల అమలు పథకంపై రివ్యూ చేస్తున్న ఛైర్మన్ లంకా దినకర్, రివ్యూలో పాల్గొన్న కలెక్టర్ బాలాజీ, వివిధ కార్పొరేషన్ ఛైర్మన్‌లు, జిల్లా అధికారులు.



దెందులూరు మండలం పోతునూరు పంచాయతీ పరిధిలో కోటి రూపాయలతో నిర్మించనున్న పలు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

# పెమ్మసాని చొరవతో బస్ రూట్ పునరుద్ధరణ

- కృతజ్ఞతలు తెలిపిన పేరేచర్ల, పెదపలకలూరు ప్రజలు
- ఆర్టీసీ అధికారులకు సూచించిన పెమ్మసాని



**గుంటూరు, మహానాడు:** "పెదపలకలూరు, పేరేచర్ల మీదుగా గుంటూరు - విజయవాడ రాకపోకలకు వీలుగా పేరేచర్ల నుంచి పల్లె వెలుగు బస్సు రూట్ లను పునరుద్ధరించండి" అని ఆదేశించిన పెమ్మసాని చొరవతో ఆర్టీసీ అధికారులు పేరేచర్ల నుంచి గుంటూరు - విజయవాడకు ప్రత్యేక బస్సు రూట్ లను పునరుద్ధరించారు. గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ని ఆయన కార్యాలయంలో పేరేచర్ల - పెదపలకలూరు ప్రజలు ఇటీవలే కలిసి విన తులు సమర్పించారు. పేరేచర్ల నుంచి ఆర్టీసీ రాకపోకలకు ఇబ్బందులు తలెత్తు తున్నాయని, ఉద్యోగాలు, పలు వ్యాపారాల నిమిత్తం గుంటూరు, విజయవాడకు రాకపోకలకు వీలుగా సహకారం బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆయా ప్రాంత ప్రజలు ఈ సందర్భంగా పెమ్మసాని ని కోరారు.

మంత్రి సూచన మేరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన అధికారులు రోజుకు 15 ట్రిప్పులను నిర్వహించేలా చర్యలు చేపట్టారు. ఆయా బస్సు ట్రిప్పుల సమయాలను కూడా వెల్లడిస్తూ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.రవికాంత్ ఇటీవలే ప్రకటన కూడా నిర్వహించారు. ప్రజా వినతుల మేరకు తక్షణమే స్పందించి, అధికారులను అప్రమత్తం చేస్తూ, బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన పెమ్మసాని చొరవకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దెందులూరు మండలంలోని పోతునూరు, కొవ్వలి గ్రామాల్లో జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డితో కలిసి రైతులకు పవర్ ట్రిల్లర్లు అందించడంతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



# మహిళలకు రుణం ఇవ్వడానికి బీజేపీకి మనసురాదా?

- కార్పొరేట్లకు 16.5 లక్షల కోట్లు రుణమాఫీ
- మహిళా సంఘాలకు కేంద్రం 15 లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలి
- అబద్ధాలతో మహిళలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- గ్యాస్ ధరను పెంచి మహిళలపై మోదీ సర్కార్ గుదిబండను మోపింది
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్:** మహిళలకు స్వావలంభన కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని, మహిళా సంఘాలకు రూ 15 లక్షల వరకు వడ్డీ లేని రుణాలను కేంద్ర ప్రభుత్వం అందించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.

కార్పొరేట్ కంపెనీలకు రూ. 16.5 లక్షల మేర రుణమాఫీ చేసిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మహిళలకు ఇవ్వడానికి మాత్రం మనసు రావడం లేదని ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెబుతూ మహిళలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నదని మండి పడ్డారు. బుధవారం తెలంగాణ మహిళా సాధికారత సమాఖ్య సంఘం సభ్యులు ఎమ్మెల్సీ కవితను తన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... కేసీఆర్ హయాంలో ఎప్పుడూ తాము అబద్ధం చెప్పలేదని, మహిళా సంఘాలకు రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామనే చెప్పామని, కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రూ 20 లక్షల వరకు వడ్డీ లేని రుణం ఇస్తున్నట్లు అబద్ధాలు చెబుతున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రూ 5 లక్షల మేరనే వడ్డీ లేని రుణాలు ఇస్తున్నదని, కానీ అబద్ధాలు చెప్పి మహిళలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నదని ధ్వజమెత్తారు.రాష్ట్రాలు ఏ చిన్న పని చేసినా కేంద్ర ప్రభుత్వం తమ భాగస్వామ్యం కూడా ఉందని చెప్పుకుంటుందని, ప్రతీ చిన్న పనికి నిధులు ఇచ్చే కేంద్ర ప్రభుత్వం మహిళలకు మాత్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని నిందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం రూ 5 లక్షల వరకు వడ్డీ లేని రుణం ఇస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రూ. 15 లక్షల వరకు వడ్డీ లేని రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బ్యాంకులకు రుణాలు ఎగవేసి లూటీ చేసే పెద్ద పెద్ద వ్యాపారవేత్తలకు రూ 16.5 లక్షల మేర రుణాలను కేంద్ర ప్రభుత్వం మాఫీ చేసిందని, కానీ



మహిళలకు మాత్రం రుణాలు ఇవ్వడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మనసు రాకపోవడం శోచనీయమని అన్నారు. నిజంగా మహిళల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే మహిళల కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలను ప్రకటించాలని సూచించారు.

మహిళల సంక్షేమాన్ని విస్మరించిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్యాసు ధరను రూ 50 పెంచి గుదిబండను మోపిందని మండిపడ్డారు. అంతర్జాతీయంగా ధరలు తగ్గుతుంటే ఇక్కడ పెంచడమేంటని నిలదీశారు.

ఎందుకు పెంచుతున్నారని ప్రశ్నిస్తే ప్రధాని మోదీ ఇంత గొప్పోడు అంత గొప్పోడు అని బీజేపీ నాయకులు అంటున్నారని, ఇలా ఇష్టమున్నట్లు ధరలు పెంచితే మోదీ ఎంత గొప్ప వ్యక్తి మాకేంటి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రూప్ సింగ్, జాగృతి నాయకులు మంత్రిపల్లి మాధవి మరియు పెద్దయెత్తున మహిళలు పాల్గొన్నారు.

# అతిథ్య రంగంలో పెట్టుబడులకు ఏపీ గొప్ప వేదిక

- ఇన్వెస్టర్లకు సంపూర్ణ భరోసా
- ముంబయిలోని దక్షిణాసియా 20వ హోటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్‌లో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

**అమరావతి, మహానాడు:**

ఆతిథ్య రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా ముంబయి పర్యటనకు వెళ్లిన మంత్రి కందుల దుర్గేష్ బృందం బుధవారం దాదాపు 20కి పైగా ప్రఖ్యాత హోటల్స్, ట్రావెల్స్ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ముంబయిలోని ది వెస్టిన్ ముంబయి పోవై లేక్ లో ఏప్రిల్ 8-10 వరకు జరుగుతున్న దక్షిణాసియా 20వ హోటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్ లో భాగంగా మారియట్, ఐహెచ్ జీ, ఐహెచ్ సీఎల్, అకార్,



చాలెట్, ఇమాజికా వరల్డ్ ఎంటర్ టైన్ మెంట్ లిమిటెడ్, హమా, బీఎన్ కే గ్రూప్, వెంటివ్ హాస్పిటాలిటీ, పార్క్ హోటల్స్, లెమన్ ట్రీ, వెస్టిన్, బ్లాక్‌స్టోన్, హిల్టన్,సుబా హోటల్స్, ది బీచ్ ఎహెచ్‌ఎస్, అంబుజా నోటియా, ఎస్ఆర్ టీ హోటల్స్, రాయల్ ఆర్కిడ్ వంటి జాతీయ, అంతర్జాతీయ ప్రఖ్యాత సంస్థలతో భేటీ అయ్యారు.

అదే విధంగా ఆతిథ్య రంగంలోని కీలక వాటాదారులు, పరిశ్రమ నాయకులు, హోటల్ పెట్టుబడిదారులు, డెవలపర్లు, ఆపరేటర్లు మరియు దక్షిణాసియా అంతటా ఉన్న ఇతర నిపుణులను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతోందని, కేంద్ర ప్రభుత్వ సహకారం తమకు మెండుగా ఉందని తెలుపుతూ పర్యాటకులకు గమ్యస్థానాలుగా ఉన్న విశాఖపట్నం, తిరుపతి, అమరావతి, రాజమండ్రి వంటి ప్రధాన నగరాల్లో లగ్జరీ రిసార్ట్స్ , హోటల్స్ నెలకొల్పాలని ఆహ్వానించారు.

ఈ క్రమంలో పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ సరైన వేదిక అని, పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వారికి వెల్లడించారు. ప్రభుత్వం తరపున కల్పించే మెరుగైన రాయితీలను వివరించారు. పరిశ్రమలకు ఇచ్చే అన్ని రాయితీలను పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి కల్పిస్తామని స్పష్టంగా వివరించారు.

భేటీ అనంతరం పలువురు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు తమ ఆసక్తిని కనబరిచారు. మంత్రి కందుల దుర్గేష్ తో పాటు పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట, ఏపీ టూరిజం అథారిటీ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ నోడల్ ఆఫీసర్ సత్యప్రభ తదితరులు పాల్గొన్నారు.

# పేద ముస్లింల అభివృద్ధి, సంక్షేమానికి సర్కారు కృషి

- ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ ద్వారా సలహాలు అడిగాం
- వక్ఫ్ ఆస్తులు అమ్ముతున్నామనేది అబద్ధ ప్రచారం
- వక్ఫ్ బోర్డు మూడేళ్ళ కాలపరిమితితో మాత్రమే లీజుకు ఇస్తుంది
- 200 మంది విద్యార్థులను ఐఐటీ, ఐఐఎమ్ కోర్సుల్లో చదివిస్తాం
- రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్



**విజయవాడ, మహానాడు:** వక్ఫ్ బోర్డు ఆస్తులు అమ్ముతున్నాం అనే ప్రచారం అబద్ధమని ఆ వార్తలను ఖండిస్తున్నామని రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. వన్ టౌన్‌లో గల రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఛైర్మన్ మాట్లాడారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులపై ఏదైనా నిర్ణయం తీసుకోవాలంటే చాలా ఆలోచించి నిర్ణ యాలు చేస్తామన్నారు. 69 వేల ఎకరాల పైచిలుక వక్ఫ్ బోర్డు భూములు ఉండగా అందులో 36,000 ఎకరాల భూములు ఆక్ర మణలో ఉన్నాయన్నారు.మిగిలిన భూముల నుంచి వచ్చే రెవెన్యూ ద్వారానే వక్ఫ్ బోర్డు ఉద్యోగులకు జీతాలు, పేద ముస్లింలకు సంక్షేమ పథకాలు అమలు చేయాల్సి ఉంటుందన్నారు. ఏ పని చేయాలి అన్నా నిధులు అవసరం ఎంతైనా ఉంటుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు వక్ఫ్ బోర్డు ముందుకు వెళ్లుతుందన్నారు. ఇది టెండర్ల ప్రక్రియ కాదన్నారు. ఉమ్మడి ఏపీలో వక్ఫ్ బోర్డు కోస్తా అభివృద్ధి గురించి పట్టించుకోలేదన్నారు. గతంలో ముస్లింలకు వివిధ పథకాలు కావాలి అంటే వక్ఫ్‌బోర్డు నుంచి వస్తాయి అనుకునే వాళ్ళమన్నారు. వక్ఫ్ బోర్డు ఆదాయం ఎలా పెంచాలా అని అధికారులతో సమాలోచనలు చేస్తున్నా మన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటి నుంచి వుండేవన్నారు. ఈ రోజుకి వక్ఫ్‌బోర్డు ఆస్తులు, రికార్డులు తెలంగాణలోనే ఉన్నాయని, 70 శాతం నిధులు అక్కడే ఆగిపోయాయన్నారు. నేను ఛైర్మన్ అయిన తరువాత తెలంగాణ వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌ను కలిసినట్టు ఛైర్మన్ తెలిపారు. ముఖ్యమంత్రి మాకు ఒకటే చెప్పారని హిందూ దేవాలయాల ఆస్తులు ఏ విధంగా కాపాడుతారో అదే విధంగా వక్ఫ్‌బోర్డు ఆస్తులను కూడా కాపాడాలన్నారు. ముస్లిం బిడ్డలు కార్పొరేట్ విద్యలు చదువుకోలేని పరిస్థితిలో ఉన్నారని వారికి టాలెంట్ టెస్ట్ నిర్వహించి కార్పొరేట్ విద్యను వారికి అందిస్తా మన్నారు. 200 మంది పేద ముస్లిం వర్గానికి చెందిన 10 వ తరగతి పాస్ అయిన పిల్లలకు టాలెంట్ టెస్ట్ నిర్వహించి ఇంటర్‌లో కార్పొరేట్ విద్యా సంస్థల్లో అడ్మిషన్లు ఇప్పిస్తా మన్నారు. ఆపైన ఐఐటీ, ఐఐఎమ్ చదివించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. షాపింగ్ కాంప్లెక్స్‌ల నుంచి రెంట్స్ తక్కువగా వస్తుందని, నికరంగా అన్ని టాక్స్‌లు పోను రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు 6 శాతం మాత్రమే వస్తుందన్నారు.

వక్ఫ్ బోర్డ్‌కు సంబంధించి వచ్చే రెంట్స్ పై రెంట్ రివ్యూ కమిటీ వేయాలన్నారు. చిన్న షాపులకు రూ. 200, 300 ల అద్దె ఇచ్చే పరిస్థితి నేడు వుందన్నారు. వేరు వేరు సంస్థల పేర్ల మీద వక్ఫ్ ఆస్తులు ఉన్నాయన్నారు. మసీదులకు మా తాతలు ధర్మకర్తలుగా ముతావల్లీలుగా వున్నారని వాళ్లు 11 నెలలు వరకు వక్ఫ్ బోర్డు ఆస్తులు లీజుకు ఇవ్వొచ్చని, వక్ఫ్ బోర్డు 3 ఏళ్లకు లీజు ఇచ్చే అవకాశం ఉందని, మూడు ఏళ్ళు పూర్తి అయితే రాష్ట్ర ప్రభుత్వం లీజుకు ఇస్తుందన్నారు.

వక్ఫ్ బోర్డు ఆస్తులు దేవుడి ఆస్తులని ఎవ్వరికీ అమ్మడం కుదరదని, కేవలం లీజుకి మాత్రమే ఇస్తామన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తి అంటే దేవుడి ఆస్తి అని దానికి బోర్డు ఛైర్మన్, సభ్యులు ధర్మకర్తలుగా మాత్రమే ఉంటామని అంతేకాకుండా ఆ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడే బాధ్యత మాపై ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమల వెంకటేశ్వర స్వామిని భక్తితో చూసినట్టు వక్ఫ్ బోర్డు ఆస్తులను కూడా అలాగే చూస్తారని, ముఖ్యమంత్రి నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ముకా నివ్వనని అంతేకాకుండా వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడతానన్నారు.



# హెచ్‌ఆర్‌టీసి నుండి ఒలెక్ట్రాకు 297 బస్సుల ఆర్డర్

- ఇదే అతిపెద్ద అవుట్‌రైట్ ఆర్డర్

**హైదరాబాద్:** భారతదేశంలో ఎలక్ట్రిక్ తయారీలో అగ్రగామిగా ఉన్న ఒలెక్ట్రా గ్రీన్ టెక్ లిమిటెడ్ ( హిమాచల్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ నుండి తొమ్మిది మీటర్ల పొడవైన 297 నాన్-ఎయిర్ కండిషన్డ్ (నాన్-ఎసి) బస్సుల ప్రతిష్టాత్మకమైన ఆర్డర్ పొందింది. ఒలెక్ట్రా అధికారికంగా హెచ్‌ఆర్‌టీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మురారి లాల్ నుండి లెటర్ ఆఫ్ అవార్డ్‌ని అందుకుంది. ఈ ఆర్డర్ ద్వారా సంస్థ ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. ఒక రోడ్ రవాణా సంస్థ ఇన్ని ఎలక్ట్రిక్ బస్సులను నేరుగా కొనుగోలు చేయటం దేశంలో ఇదే ప్రథమం. హిమాచల్ ప్రదేశ్‌లోని కొండ ప్రాంతాలలో నడిపేందుకు ప్రత్యేకంగా రూపొందించబడిన ఈ ఎలక్ట్రిక్ బస్సులు 30 మంది ప్రయాణీకుల సీటింగ్ సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 180 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. ఈ బస్సుల మొత్తం ఆర్డర్ విలువ రూ 424 కోట్లు, ఇది ఔట్‌రైట్ కొనుగోలు మోడల్ కింద అతిపెద్ద సింగిల్-స్టేట్ ఎలక్ట్రిక్ బస్సు సేకరణలలో ఒకటిగా నిలిచింది. ఈ విస్తరణ దేశంలో స్వచ్ఛమైన, స్థిరమైన ప్రజా రవాణాను ప్రోత్సహించడంలో ఒక ప్రధాన ముందడుగును సూచిస్తుంది.

"ఎలక్ట్రిక్ బస్సుల కోసం భారతదేశం యొక్క మొట్టమొదటి మరియు అతిపెద్ద పూర్తి ఆర్డర్‌ను అందుకోవడం మాకు ఆనందంగా ఉంది. ఇది నిజంగా మాకు గర్వకారణం మరియు ఒలెక్ట్రా సామర్థ్యాలపై ఉంచిన నమ్మకానికి నిదర్శనం.

# బీజేపీ సమర్థవంత పాలనను క్షేత్రస్థాయికి తీసుకువెళ్ళాలి

- వల్లూరు జయప్రకాశ్ నారాయణ పిలుపు

**గుంటూరు, మహానాడు:** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల, కార్పొరేషన్ ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలని, బీజేపీ అధికారంలో ఉన్నప్పటి నుంచి స్కామ్స్ లేని వెల్ఫేర్ స్కీమ్స్ నడుస్తున్నాయని, ఈ వాస్తవాన్ని క్షేత్ర స్థాయిలో ప్రజలకు తెలియచెప్పాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని గుంటూరు వెస్ట్ నియోజక వర్గ కన్వీనర్, వల్లూరు జయప్రకాశ్ నారాయణ అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా జాతీయ పార్టీ పిలుపు మేరకు బుధవారం గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయం, వాజపేయి భవనంలో క్రియాశీల కార్యకర్తల సమావేశం జరిగింది. తొలుత పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ, శ్యాం ప్రసాద్ ముఖర్జీ, భరతమాత చిత్ర పటాలకు పుష్పాంజలి ఘటించారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వల్లూరు జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ మోడీ పరిపాలనతో ప్రజలకు దగ్గర అయ్యారని, క్రియశీల కార్యకర్తలు, నాయకులు అంది పుచ్చుకోవాలని, ప్రతి ఎన్నిక బీజేపీకి అగ్నిపరీక్ష అని, జాగురూకతతో వ్యవహారించాలని దిశా నిర్దేశం చేసారు. అంబేద్కర్



కుల నాయకుడు కాదని, ఒక్కరి సొత్తు కాదని, జాతీయ నాయకుడు అని, అయన స్ఫూర్తి తో ముందుకు సాగాలని రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ తెలిపారు. సెక్యూలర్ ముసుగులో దేశ వ్యతిరేక శక్తులు సెక్యూలర్ పార్టీలు గా చెప్పుకునే కాంగ్రెస్‌తో జత కలిసి బీజేపీపై దాడిని పెంచాయని, దీన్ని సమర్థవంతగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

మాజీమంత్రి శనక్కాయల అరుణ మాట్లాడుతూ మోడీ విదేశాంగ విధానం, తటస్థ వైఖరి ప్రపంచం దేశాల మన్నలను అందుకుంటున్నదని, మోడీ మనో శక్తి ఈ ప్రపంచాన్ని శాసిస్తున్నదని, విశ్వ గురు స్థానంలో భారత్ ను మోడీ నిలబెట్టారని కొనియాడారు. భారతదేశం ఎన్నికల చరిత్రలో ప్రముఖ నాయకుల మరణం ఎన్నికల సరళిని మార్చివేస్తున్నాయి అని ఇందిరా, రాజీవ్ మరణాల అనంతరం ప్రజలు భావోద్వేగాలతో ఓటు వేయటంతో ఫలితాలు తారుమారు అయ్యాయని బీజేపీ సీనియర్ నాయకులు కొత్తూరు సుబ్బారావు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, క్రియాశీల సభ్యుల సమావేశ కన్వీనర్ పాలపాటి రవికుమార్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదర శ్రీనివాసరెడ్డి యడ్లపాటి స్వరూపరాని, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్రియాశీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 10, ఏప్రిల్ 2025 ‖




## మళ్లీ అదే మ్యాజిక్

మహేష్ బాబు, ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రంపై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇండియన్ సినిమా చరిత్రలోనే భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్ గురించి ఓ ఫ్రేమ్ కూడా బయటకు రాకుండానే భారీ హైప్ క్రియేట్ అయ్యింది. ఇప్పుడు తాజాగా ఈ సినిమాకు సంబంధించి టాలీవుడ్‌లో ఓ క్రేజీ టాక్ వైరల్ అవుతోంది.. ఇక అసలైన రిలీజ్ డేట్ ఫిక్స్ అయిపోయిందని తెలుస్తోంది. ఇండస్ట్రీలో వినిపిస్తున్న బజ్ ప్రకారం, మహేష్‌బాబు29 సినిమాను 2027 మార్చి 25న విడుదల చేయాలని యూనిట్ టార్గెట్ చేసిందట. ఆ రోజు గురువారం కావడమే కాదు, ఆ వారం మార్చి 26వ తేదీకి గుడ్ ఫ్రైడే సెలవు కూడా ఉండడంతో లాంగ్ వీకెండ్ కలిసొచ్చే అవకాశం ఉంది. అదే డేట్‌కు 2022లో విడుదలైన RRR సినిమా ప్రపంచవ్యాప్తంగా సంచలన విజయం సాధించింది. ఇప్పుడు అదే డేట్‌ను మహేష్ రాజమౌళి ప్రాజెక్ట్ కోసం కూడా బుక్ చేస్తే, మళ్లీ ఆ మ్యాజిక్ రిపీట్ అవుతుందా అనే ఉత్కంఠ మొదలైంది.

ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు ఇప్పటికే వేగంగా సాగుతున్నాయి. కథ, లొకేషన్ల ఎంపిక, ఆర్ట్ వర్క్, యాక్షన్ బ్లూప్రింట్ పనుల్లో రాజమౌళి బృందం నిమగ్నమై ఉంది. మహేష్ బాబు కోసం పూర్తిగా కొత్తగా డిజైన్ చేస్తున్న అడ్వెంచర్ సెటప్, గ్లోబల్ బేస్డ్ యాక్షన్ డ్రామా ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా వన్ ఆఫ్ ది మోస్ట్ ఎవైటెడ్ మూవీస్‌గా నిలిపనుంది. ఇక రిలీజ్ డేట్ విషయానికి వస్తే, మార్చి 25 తర్వాత ఏప్రిల్ 7న ఉగాది, ఏప్రిల్ 15న శ్రీరామ నవమి వంటి పండుగల వరుసలు రావడం కూడా సినిమాకు కలిసొచ్చే అంశం. ఇప్పుడు మహేష్‌బాబు29వ చిత్రం కూడా ఎలాగైనా వేసవి సీజన్‌ను టార్గెట్ చేస్తే, కలెక్షన్ల పరంగా మరో రికార్డు బ్రేక్ చేయడం ఖాయం అనే నమ్మకం ట్రేడ్ వర్గాల్లో ఉంది.

## 'రాజాసాబ్' అప్‌డేట్




రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్న క్రేజీ మూవీ "రాజా సాబ్". ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ లో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్ లో "రాజా సాబ్" సినిమాను దర్శకుడు మారుతి రూపొందిస్తుండటంతో ఈ సినిమా మీద అందరిలో క్యూరియాసిటీ ఏర్పడుతోంది. ప్రస్తుతం తిరుపతి, శ్రీకాళహస్తి దర్శనానికి వెళ్లారు దర్శకుడు మారుతి. ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా రెబెల్ ఫ్యాన్స్ "రాజా సాబ్" సినిమా అప్డేట్ కోసం రిక్వెస్ట్ చేయగా.. సమాధానం ఇస్తూ షూటింగ్ అప్డేట్ చెప్పారు డైరెక్టర్ మారుతి. డైరెక్టర్ మారుతి స్పందిస్తూ - "రాజా సాబ్" సినిమా షూటింగ్ చాలా పాజిటివ్ వైబ్స్ తో చేస్తున్నాం. కొంత టాకీ పార్ట్, సాంగ్స్ షూటింగ్ మాత్రమే మిగిలి ఉంది. వివిధ కంపెనీలు సీజీ వర్క్స్ చేస్తున్నాయి. వాటి నుంచి వచ్చే ఔట్ పుట్ చాలా ఎగ్జైటింగ్ గా ఉంది. సాంగ్స్ షూటింగ్ కంప్లీట్ అయితే లిరికల్ సాంగ్స్ ఒక్కొక్కటిగా రిలీజ్ చేస్తాం. సినిమా అంటే సమిష్టి కృషి. ఏ ఒక్కరి క్రాఫ్ట్ కాదు. ఎంతోమంది శ్రమ ఇందులో ఇన్వాల్వ్ అయి ఉంటుంది. అందుకే అనుకున్న టైమ్ కు కొంత ఆలస్యమవుతోంది. సీజీ వర్క్స్ కంప్లీట్ అయితే నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ "రాజా సాబ్" సినిమా విడుదల తేదీని ప్రకటిస్తుంది. ఈ సినిమా కోసం మేము పడిన కష్టాన్ని, మా ప్యాషన్ ను వీలైనంత త్వరగా మీకు చూపించాలని కోరుకుంటున్నాం అని అన్నారు.

## 'పోలీస్ వారి హెచ్చరిక'లో విలన్ల ప్రేమగీతం ఆవిష్కరణ

అభ్యుదయ దర్శకుడు బాబ్జీ రూపొందించిన లేటెస్ట్ ఎంటర్‌టైనర్ 'పోలీస్ వారి హెచ్చరిక' చిత్రం నుంచి ఒక వినూత్నమైన ప్రేమగీతం ఆవిష్కరణ జరిగింది. ఈ సినిమాలో విలన్లు ప్రేమగీతాలు పాడుకునే విభిన్నమైన కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ పాటను నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ గ్రాండ్‌గా లాంచ్ చేశారు. తూలికా తనిష్క్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత బెల్లి జనార్ధన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, "సాధారణంగా సినిమాల్లో హీరో-హీరోయిన్లు ప్రేమగీతాలు పాడుకుంటారు. కానీ, ఈ సినిమాలో విలన్లు డ్యూయెట్‌లు పాడుకోవడం ఒక వెరైటీ కాన్సెప్ట్. ఈ సినిమా విడుదలైన తర్వాత విలన్లకు కూడా డ్యూయెట్‌లు పెట్టే ట్రెండ్ మొదలవుతుందని నా నమ్మకం. ఇలాంటి సరికొత్త పాటను ఆవిష్కరించే అవకాశం రావడం నాకు సంతోషంగా ఉంది," అని అన్నారు. దర్శకుడు బాబ్జీ మాట్లాడుతూ, "పోలీస్ వారి హెచ్చరిక' సినిమా పాటలను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించాం. త్వరలో సెన్సార్ పనులు పూర్తి చేసి, ఈ చిత్రాన్ని గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధం చేస్తున్నాం," అని తెలిపారు.



నిర్మాత బెల్లి జనార్ధన్ మాట్లాడుతూ, "ఈ సినిమాను తెలుగు రాష్ట్రాల్లో వీలైనన్ని ఎక్కువ థియేటర్లలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాం. ప్రేక్షకులకు ఈ చిత్రం ఒక కొత్త అనుభవాన్ని అందిస్తుందని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు.



## 'కన్నప్ప' రిలీజ్ డేట్ పోస్టర్

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీం ప్రాజెక్టుగా కన్నప్ప సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కన్నప్పపై అంచనాలు భారీ స్థాయిలో నెలకొన్నాయి. కన్నప్ప నుంచి వచ్చిన పోస్టర్లు టీజర్లు సినిమాపై అంచనాలు పెంచాయి. మరీ ముఖ్యంగా పాటలు అయితే కన్నప్పపై పాజిటివ్ వైబ్ క్రియేట్ చేశాయి. ప్రస్తుతం కన్నప్ప టీం యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. మోహన్ బాబు, విష్ణు, ప్రభుదేవా వంటి వారు యూపీ సీఎంను కలిశారు. కన్నప్ప టీంను యూపీ సీఎం సాదర స్వాగతాలతో ఆహ్వానించారు. యూపీ సీఎం ఆతిథ్యానికి కన్నప్ప టీం ఫిదా అయింది. ప్రముఖ చిత్రకారుడు రమేష్ గొరిజాల గీసిన చిత్రపటాన్ని యూపీ సీఎంకు మోహన్ బాబు బహూకరించారు. అనంతరం కన్నప్ప రిలీజ్ డేట్ పోస్టర్‌ను యూపీ సీఎం ఆదిత్య నాథ్ రిలీజ్ చేసి అభినందించారు. జూన్ 27న కన్నప్ప చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు.

అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు కన్నప్ప సినిమా నిర్మించారు. ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్ వంటి భారీ తారాగణం నటించిన సంగతి తెలిసిందే.

## లవ్‌లో నటాషా

భారత క్రికెటర్ హార్దిక్ పాండ్యా నుంచి నటాషా స్టాంకోవిక్ విడాకులు తీసుకున్న సంగతి తెలిసిందే. అప్పటి నుండి నటాషా లవ్ లైఫ్ గురించి చాలా గుసగుసలు వినిపిస్తున్నాయి. చాలా సార్లు నటాషా పేరు తన ప్రాణ స్నేహితుడు అలెగ్జాండర్ అలెక్స్ ఇలిక్‌తో లింకప్ చేస్తూ కథనాలు వెలువడ్డాయి. ఇప్పుడు నటాషా సోషల్ మీడియాలో అలాంటి ఒక నిగూఢమైన పోస్ట్‌ను షేర్ చేసింది. దీన్ని చూసి అందరూ ఆమె మళ్ళీ ప్రేమలో పడిందంటూ ఊహిస్తున్నారు.

నిజానికి నటాషా స్టాంకోవిక్ ఇటీవలి పోస్ట్ సారాంశం ఇలా ఉంది. ఇది చదవగానే, ప్రేమ మళ్ళీ ఆమె జీవితంలోకి ప్రవేశించిందని అందరూ భావించారు. నటాషా తన పోస్ట్‌లో -మళ్ళీ ప్రేమలో



పడటం బాగుంది- అని సింపుల్ క్యాప్షన్ ఇచ్చారు. ఇది మాత్రమే కాదు.. ఈ పోస్ట్‌లో సీక్రెట్ వ్యక్తిని ట్యాగ్ చేసింది. ఈ పోస్ట్‌లో నటాషా స్టాంకోవిక్ అనేది తెలుసుకోవాలని అందరూ ఆసక్తిగా ఉన్నారు. అయితే ఇది రణబీర్ కపూర్ ఇన్‌స్టా ఖాతా అని కొద్దిరోజుల క్రితం వాదనలు వినిపించాయి. అతడు త్వరలో సోషల్ మీడియాలో అధికారికంగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. రణబీర్ సాఫ్ట్ లాంచ్ ఇలాంటి పోస్ట్‌ల ద్వారా జరుగుతోంది.

కానీ ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. హార్దిక్ -నటాషా వివాహం అయిన నాలుగు సంవత్సరాల తర్వాత విడిపోయారు. మొదట వారిద్దరూ సోషల్ మీడియాల ద్వారా అభిమానులకు ఈ విషయాన్ని తెలియజేశారు.

## 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ : ప్రదీప్ మాచిరాజు

**టీవీ యాంకర్ టర్న్డ్ హీరో ప్రదీప్ మాచిరాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ & మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ అందుకున్నాయి. ఈ సినిమా వేసవిలో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో ప్రదీప్ మాచిరాజు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.**

**ప్రదీప్ యాంకర్‌గా యాక్టర్‌గా ఈ జర్నీ ఎలా అనిపిస్తుంది ?**

చాలా లక్కీగా ఫీల్ అవుతున్నాను. సరైన సమయంలో మంచి అవకాశాలు వచ్చాయి. ప్రేక్షకుల నుంచి మంచి సపోర్టు లభించింది. ఆర్జేగా, టెలివిజన్ యాంకర్ గా యాక్టర్ గా ఇన్నోవేటివ్ గా వర్క్ చేసే అవకాశాలు వచ్చాయి. ఇప్పుడు మంచి కథ చెప్పే ఛాన్స్ కుదిరింది. ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే ఇప్పుడు నాపై మరింత బాధ్యత పెరిగిందని భావిస్తున్నాను. లక్షల్లో ఒక్కరికి మాత్రమే లభించే అవకాశంగా భావిస్తున్నాను.

**ఈ సినిమాని మీ ఫ్రెండ్స్ అంతా కలిసి నిర్మించడానికి కారణం ఏమిటి?**

ఫస్ట్ సినిమా తర్వాత మరో మంచి కంటెంట్ ఉన్న సినిమాని చేయాలని ప్లాన్ చేశాం. చాలా కథలు విన్నాం. లక్కీగా ఈ కథ దగ్గర ఆగాం. ఈ కథకి ఫౌండేషన్ నుంచి వర్క్ చేసాం. అందుకే కొంచెం టైం పట్టింది. మా ఫ్రెండ్స్ సినిమా అంటే ఇంట్రెస్ట్. సినిమా అంటే ప్యాషన్ ఉన్న వాళ్ళందరూ కలిసి ఈ సినిమాని చేసాం. అందరం కలిసి ఒక ఆపర్చునిటీని క్రియేట్ చేసుకున్నాం. ఫస్ట్ నుంచి లాస్ట్ చార్ట్ వరకు ప్రాపర్ ఎంటర్‌టైనర్ ఇది. ఫ్యామిలీ అంతా కూర్చుని సమ్మర్‌లో హ్యాపీగా చూసే సినిమా. ఫ్యామిలీ ఆడియన్స్ మా నుంచి ఎలాంటి కంటెంట్ ని ఆశిస్తారో అలాంటి కంటెంట్ ఇందులో వుంది. ఆడియన్స్ థియేటర్స్ కి వచ్చి హాయిగా ఎంజాయ్ చేయొచ్చు.

**అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి ఎలాంటి కథ?**

మా సినిమాలో కథే మంచి ఎంటర్‌టైన్మెంట్. దీన్ని ఒక చందమామ కథల చూడొచ్చు. అనగనగా ఒక ఊరు. అక్కడ ఓ అమ్మాయి. ఆ ఊరికి వెళ్ళిన ఒక సివిల్ ఇంజనీర్. ఆ ఊర్లో కొన్ని కట్టుబాట్లు ఉంటాయి. ఆ రూల్స్ మధ్య హీరో ఎలా ఇరుక్కున్నాడు? అనేది చాలా ఇంట్రెస్టింగ్ గా ప్రజెంట్ చేయడం జరిగింది.

**అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి టైటిల్ గురించి?**

ఇది పవన్ కళ్యాణ్ టైటిల్. మా కథ అనుకున్నప్పుడే లక్కీగా ఈ టైటిల్ ని అనుకున్నాం. పవన్ కళ్యాణ్ డెబ్యు సినిమా టైటిల్ తో ఒక సినిమా చేస్తున్నామంటే మాపై బాధ్యత పెరిగింది. అన్ని జాగ్రత్తలు



తీసుకుని ఈ సినిమా చేయడం జరిగింది. టైటిల్ కు తగ్గట్టు చాలా చక్కని అచ్చ తెలుగు సినిమా ఇది. సినిమా చూసిన తర్వాత ఈ టైటిల్ పర్ఫెక్ట్ అని ఆడియన్స్ ఫీల్ అవుతారు. పవన్ కళ్యాణ్ టైటిల్ తో ఒక సినిమా చేయడం మా అదృష్టం.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఇందులో కృష్ణ అనే పాత్రలో కనిపిస్తాను. చాలా స్మార్ట్ క్యారెక్టర్. ఈ సినిమాలో నేను ఎంత చిరాకు పడతానో ఆడియన్స్ అంత ఎంటర్‌టైన్ అవుతారు. ఆ క్యారెక్టర్ పడే కష్టాలు చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటాయి. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. స్క్రిప్ట్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. డైరెక్టర్స్ నితిన్ భరత్ నాతో ఎప్పటినుంచో జర్నీ చేస్తున్నారు. నా టైమింగ్ వాళ్ళకి తెలుసు. దానికి తగ్గట్టుగా ఈ కథని చాలా బ్యూటిఫుల్ గా డిజైన్ చేశారు.

**హీరోయిన్ దీపికా పిల్లి గురించి?**

ఈ సినిమా హీరోయిన్ పాత్రకు ఒక తెలుగు అమ్మాయి కావాలి. ఆడిషన్స్, లుక్ టెస్ట్, వర్క్ షాప్ అన్నీ చేసిన తర్వాతే దీపికని హీరోయిన్ గా తీసుకోవడం జరిగింది. తను చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. ఆడియన్స్ డెఫినెట్ గా సర్‌ప్రైజ్ అవుతారు.



Published by Bodepudi Venkata Subbarao Managing Director on behalf of Mahanadu Media pvt ltd Editor: Marthi Subrahmanyam Phone: 9705311144